# 2

# క్రీస్తును గూర్చిన నిజమైన జ్ఞానము (1:3-21)

### జీవితము మరియు దైవభక్తికి సంబంధించిన విషయాలు (1:3-9)

**[3]తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావసినవాటినన్నింటిని మనకు దయచేయుచున్నందున, దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక. [4]ఆ మహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను, [5]ఆ హేతువుచేతనే మీమట్టుకు మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, [6]జ్ఞానమునందు ఆశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సవానమునందు భక్తిని, [7]భక్తియందు సహోదరప్రేమను, సహోదరప్రేమయందు దయను అమర్చుకొనుడి. [8]ఇవి మీకు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన అనుభజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండచేయును. [9]ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచి పోయి, గ్రుడివాడును దూరదృష్టిలేనివాడునగును.**

అబద్ధ బోధకులను ఎదుర్కోడానికి పేతురు తనను తాను సన్నద్ధంచేసుకున్నాడు. మొదటిగా, తన పాఠకులు అపొస్తలత్వ సందేశమును చాలినంత సంపూర్ణంగా తెలుసుకున్నారని వారికి గుర్తుచేసాడు. వారు దేవునితో కూడ నుండు జీవితమును కనుగొన్నారు; వారు ఆధ్యాత్మికంగా తెడతెరిపిలేకుండా ఎదుగుటకు అవసరమైన మూలాధారము ఇప్పుడు వారికి కొదువ లేదు. అబద్ధ బోధకుల సఫలీకృతము, క్రైస్తవులు వారి నుంచి నేర్చుకోవలసింది యింకా ఎంతో ఎక్కువగా ఉన్నదాని వారిని ఒప్పించుటపై ఆధారపడియుండింది. వారి జ్ఞానము అపొస్తలుల జ్ఞానము కంటె అతీతమైనదై యుండిందని వారన్నారు. దీనంతటిని పేతురు ఖచ్చితంగా ఖండించాడు, కొట్టిపారేసాడు. పేతురు తన తొలి పలుకులతోనే ఈ అబద్ధ బోధకులను ఎదుర్కోడానికి ముందుంజ వేయలేదు. క్రీస్తు సందేశమును నిశ్చయాత్మకంగా నివేదించడానికి అబద్ధ సిద్ధాంతముల గూర్చిన చిక్కులన్నీ తెలిసియుండాల్సిన అవసరం లేదు. పేతురు తొలి పలుకులు అభయమిచ్చుచున్నవై యున్నవి.

**వచనము 3.** ఈ వచనము 2వ వచనంలో మొదలైన ఆలోచన యొక్క పొడిగింపై

యున్నదని NASB అర్థంచేసుకుంటున్నది. ఇతర అనువాదములు, ఉదాహరణ NRSV, 5వ వచనంలో మొదలుకాన్ను మందలింపుల కోసం ఎదురుచచు మాటలను అర్థంచేసుకొని, ఇచ్చటి నుంచి ఒక క్రొత్త పేరాగ్రాఫ్‌ను ఆరంభిస్తున్నాయి. ఏ విధంగా చూచినా, వాక్యములోని వ్యాకరణము ఎబ్బెట్టుగా నున్నది; ఏదియేమైనా NASBలో పఠనం శ్రేష్ఠమైందిగా ఉన్నది. 3వ వచనం దానికి ముందున్న వచనంలో మొదలైన ఆలోచనను కొనసాగిస్తుంది. దేవుని గూర్చిన **జ్ఞానము**, అమూర్తమైన భావన కాదని పేతురు ధృవీకరింస్తున్నాడు. ఇటువంటి జ్ఞానము, **ఆయన దైవ శక్తి** కార్యసార్థకమగుటకు కావలసిన సాధనమై యున్నది. "జ్ఞానము" మరియు "బలము" కవల భావములై యున్నవి. ఈ పత్రిక పాఠకులు, "దేవుని గూర్చిన జ్ఞానము" పొందారు గనుక వారు ఇప్పుడు "ఆయన దైవ శక్తిని" ఎరిగియుండిరి. ఈ "దైవ శక్తి," క్రైస్తవుల **జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని** వారికి సమకూర్చినది. "జ్ఞానము" అనే పదము 2వ మరియు 3వ వచనమును కలిపి కట్టుచున్నవి. పేతురు మరియు ఇతర అపొస్తలత్వ సాక్షులు అందించిన "జ్ఞానము"లో లోటు లేకుండింది.

2:1లో పేతురు పరిచయము చేసిన అబద్ధ ప్రవక్తలు, వారి తొలి ఉపదేశకులకు తెలియని జ్ఞానమునకు వారికి అందుబాటు ఉండిందని సాధికారంతో చెప్పుకున్నారనేది సాధ్యమే. పేతురు మరియు ఇతర అపొస్తలులు కలిగియుండిన జ్ఞానము కంటె వారి జ్ఞానమే అతీతమైందని చెప్పుకున్నారు. జ్ఞానము యొక్క ప్రాముఖ్యతకు పరపతిలేకుండా చేయడానికి పేతురు నిరాకరించాడు. అపొస్తలత్వ సందేశం జ్ఞానమునకు మూలాధారమై యున్నదని పేతురు సాధికారంతో ఉద్ఘాటించాడు. "దేవుడు నా పక్షమున నున్నాడని నాకు తెలియును" అని వ్రాసిన కీర్తనకారుని ప్రశాంతమైన నమ్మకమును (కీర్తనలు 56:9) అపొస్తలుడు ప్రతిధ్వనిస్తున్నాడు. దేవుని ప్రజలు ఆయన బయలుపరచు జ్ఞానము యొక్క సరిహద్దుల లోపల జీవించినప్పుడు దేవుని కార్యములు వర్ధిల్లును. "దేవుని యందు భయభక్తులు కలిగి ఆయన సన్నిధికి భయపడువారు, క్షేమముగా నుందురని ... నేనెరుగుదును" (ప్రసంగి 8:12).

"దైవ శక్తి" ఈ క్రైస్తవులకు రెండు విధాలుగా లభ్యమయింది. మొదటిది, వారు "జీవము" కనుగొన్నారు. క్రైస్తవులు ఆనందంగా అనుభూతిచెందుచున్న ఆత్మసంబంధమైన, తాకరాని ప్రయోజనములను "జీవము" సూచిస్తుంది, ఈ అనుభూతుల్లో పాపక్షమాపణ, నిత్యజీవము నిరీక్షణ, దేవునితో సమాధానము, మరియు ఆత్మలోని అలజడిలేని నెమ్మది కలవు. రెండవదిగా, క్రైస్తవ జీవితము యొక్క నైతిక విధివాచకము "జీవము"తో సంబంధము గల విషయమై యున్నది. "దైవ శక్తి" వలన "దైవభక్తి"గా పరిణమించు భక్తిపూర్వకమైన జీవితం కలుగుతుంది. సందేశం ద్వారా, పేతురు పాఠకులు ఆత్మసంబంధమైన ఆశీర్వాదములు పొందారు, తత్ఫలితంగా వారు దేవునితో కూడ నడువసాగారు. ఇంతేగాక, దేవుని సార్వభౌమాధికారమును ప్రకటించు భక్తిపూర్వకమైన విధానములో ఎలా జీవించాలో వారు నేర్చుకున్నారు. ఆత్మసంబంధమైన సమస్త అక్కరలను తీర్చగల అపొస్తలత్వ సందేశము యొక్క సామర్థ్యం తొలి శతాబ్ద కాలములో కాలములో ఎలా, ఎంతగా ప్రదర్శింపబడిందో, ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలో కూడ అదే విధంగా, అంతగానే ప్రదర్శింపబడుచున్నది. దేవుని కటాక్షం మరియు పరిశుద్ధాత్మ యొక్క ప్రేరేపణ ద్వారా, క్రైస్తవులకు క్రొత్త నిబంధనలో అపొస్తలత్వ సందేశం అభ్యమవుతుంది.

అపొస్తలత్వ సందేశమును వినిన పిదప, వారు ఆనందంగా అనుభవించిన ఆశీర్వాదములన్నియు దేవుని చొరవ చొప్పుననే అనుగ్రహింపబడినవని ఈ క్రైస్తవులు తెలుసుకున్నారు. ఆయన **మనలను పిలిచినవాడు అయియున్నాడు**, మనము ఆయనను పిలిచినవాడు కాదు. ఆయన సృజించిన జీవుల జీవితాల్లో ఆయన సంకల్పములు నెరవేరరినప్పుడు దేవుడు మహిమపరచబడును; ఈ విధంగా దేవుడు మనలను పిలిచినది **ఆయన మహిమ మరియు గుణాతిశయము** చేత మరియు కొరకే. "మహిమ" అనే మాట పేతురు 1:17లో పూర్వాభినయం చేస్తున్న పర్వతముపై క్రీస్తు మహిమపరచబడుట కొరకు ఎదురుచూచున్నది. "గుణాతిశయము" (*aretē*) అని అనువదింపబడిన మాట గ్రీకు భాష చెలామణిలో ఉండిన ప్రపంచంలో ఒక సామాన్య పదమై యుండింది, కాని అది క్రొత్త నిబంధనలో ఐదు పర్యాయములు మాత్రమే అగుపిస్తుంది. వీటిలో మూడు ప్రస్తుత సందర్భములోనే కలవు, ఒకసారి ఇచ్చట మరియు రెండుసార్లు 1:5లో, మిగిలిన రెండు 1 పేతురు 2:9 మరియు ఫిలిప్పీయులకు 4:8 ఉన్నవి. ఈ పదము గుణశీలములోని నైతిక సరళత మరియు న్యాయప్రవర్తనను సూచిస్తుంది. ఆయన నామము ధరించి ఆయనను మహిమపరచవలెనని దేవుడు ప్రజలకిచ్చు పిలుపు ద్వారా, దేవుని స్వీయ సత్యసంధత, న్యాయము, మరియు దయ బయలుపచబడును.

**వచనము 4.** "ఆయన మహిమను మరియు గుణాతిశయమును" ధృవీకరించు ప్రక్రియలో, దేవుడు **మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడని** పేతురు రూఢిపర్చుచున్నాడు. పేతురు మనస్సులో ఉండిన ఈ "వాగ్దానములు" ఏమిటో స్పష్టంగా తెలియడం లేదు. పాత నిబంధన యందంతటను గల "వాగ్దానములను" గుర్తుచేసుకొనుచుండెనేమో. దేవుడు నోవాహు, అబ్రాహాము, మోషే, దావీదు, యెషయా, మరియు ఇతర ప్రవక్తల ద్వారా వాగ్దానములు అనుగ్రహించి యున్నాడు. యుద్ధములు జరుగుచుండిన కాలములోను వారు చెరలో నున్న కాలములోను, దేవుని వాగ్దానములు ఇశ్రాయేలీయులను ఆదుకున్నవి మరియు వారికి అవి గొప్ప నిరీక్షణనిచ్చినవి. ఆ "వాగ్దానములు" ఇప్పుడు వారి ప్రయోజనార్థం నెరవేరినవని పేతురు తన పాఠకులకు గుర్తుచేయుచుండనిచ్చు. క్రీస్తు ఈ లోకమునకు వచ్చినప్పుడు దేవుడు తన "వాగ్దానములు" మానవాళికి "అనుగ్రహించి యున్నాడు."

ఈ "వాగ్దానములు" క్రీస్తు తన శిష్యులకు అభయము నిచ్చుటకు ఇచ్చినవై యుండవచ్చునేది రెండవ సాధ్యత. ఈ విధంగా క్రైస్తవులు ప్రభువు రాకడ, భక్తిహీనుల తీర్పు, మరియు నూతన ఆకాశము మరియు నూతన భూమి వ్యవస్థాపింపబడుట కోసం ఎదురుచూస్తున్నారు. ఈ వాగ్దానముల మూలముగా వారు "దేవ స్వభావము"నందు పాలివారగునట్లు అవి అనుగ్రహింపబడినవని ఈ వాక్యము అటుతరువాత తెలియజెప్పుతున్నందు వలన, ఈ వాగ్దానములు పాత నిబంధన యందంతటను ఇవ్వబడిన వాగ్దానములై యున్నవని అర్థంచేసుకొనుట ఉత్తమం.

వాగ్దానములు అనుగ్రహింపబడుట, యేసు మూర్తిమంతములో అవి నెరవేరుట, పేతురు పాఠకులు **దేవ స్వభావము నందు పాలివారగునట్లు** సాధ్యము చేసాయి. ఒకడు క్రీస్తునంగీకరించి నందువలన క్రైస్తవుడగుట యనగా వాడు దేవుని "మహిమ మరియు గుణాతిశయములో" పాలు పంచుకుంటున్నాడనుటలో కొంత అర్థమున్నదని

అపొస్తలుడు భావించియుండునని స్పష్టమవుతుంది. విశ్వాసులు దేవ స్వభావంలో ఎలా పాలుపంచుకుంటారు? ఇందుకు అనేక సాధ్యతలున్నవి.

(1) ఒకడు మానవుడై యున్నాడంటేనే వాడు దేవ స్వభావంలో పాలుపంచుకొనుచున్నాడని పేతురు భావించుచుండవచ్చు. వారు ఏమైయుండుటకు సృజింపబడిరో అదే విషయాన్ని వారి జీతములు ప్రతిబింబించునట్లు తన జాగ్రత్త వహించవలెనని తన పాఠకులను బతిమాలుతూ, ఆయన వారిని విన్నవించుకొనుచుండవచ్చు. దేవుడు వారిని తన భాగస్వాములనుగా చేసుకున్నాడు. గనుక వారు దేవుని భాగస్వాములై యున్నారనుటకు తగిన విధంగా ప్రవర్తించాల్సి వున్నది.

(2) వారు తిరిగి జన్మించినప్పుడు – అనగా, పాపక్షమాపణ నిమిత్తమైన బాప్తిస్మము పొందుట ద్వారా క్రీస్తును ధరించి, పరిశుద్ధాత్మవరము పొందినప్పుడు (అపొస్తలుల కార్యములు 2:38) – వారు దేవునితో కూడ భాగస్థులయ్యారనియు, ఆయన స్వభావమును పంచుకొనుచుండిరనియు అపొస్తలుడు క్రైస్తవులకు గుర్తుచేయుచుండవచ్చు.

(3) ఈ మాటల్లో గల భావము విశ్వాసులు క్రీస్తు మనస్సు కలిగియుండవలెనని (ఫిలిప్పీయులకు 2:5) పౌలు ప్రబోధించుచుండిన వాంగ్మూలముతో సమీప సంబంధముగలదై యుంటుంది. ఇదే సరైనట్లయితే, “దేవ స్వభావములో” పాలివారగుట యనగా ప్రభువు ఆలోచనలు మరియు ప్రవర్తనను అబ్బజేసుకొనుట యను అర్థము బయల్పడుతున్నది. విశ్వాసులు క్రీస్తు దార్వా దేవుని పిల్లలయ్యారని ఆయన ధృవీకరించినప్పుడు యోహాను ఇటువంటి విషయాన్నే తెలియజెప్పాడు (యోహాను 1:12).

(4) పేతురు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాటలాడుచు, ప్రభువు తిరిగి వచ్చినప్పుడు వారు పరలోక సంబంధమైన మహిమలో ఆయనతో కూడ ఐక్యమగుదురని తన పాఠకులకు గుర్తుచేయుచుండెననేది మరొక సాధ్యతయై యున్నది. అప్పుడు వారు “దేవ స్వభావములో” పాలివారగుదురు.

ఈ సాధ్యతలన్నీ కూడ ఆకర్షిణీయమైన లక్షణములుగలవై యుండగా, పేతురుకైతే, “దేవ స్వభావములో” పాలివారగుట ప్రాముఖ్యమైన నైతిక పరిణామములు కలిగియుండినదని తరువాతి వచనముల ద్వారా తేటతెల్లమవుతుంది. ఇంకా, జీవము మరియు దైవభక్తిని ప్రసాదించిన శక్తి గూర్చి పేతురు ఇంతకు మునుపే పేర్కొన్నాడు. ఈ హేతువులనుబట్టి, “దేవ స్వభావములో” పాలివారగుట పైన పేర్కొనిన రెండవ ఎంపికతో సమీప సంబంధం కలిగియున్నదని చెప్పుకొనవచ్చు. అది నూతన జన్మమును అనుభవించుటయై యున్నదని అర్థమిస్తుంది. వారు “దేవ స్వభావములో” పాలివారై యుండిరని ఆయన తన పాఠకులకు గుర్తుచేసినప్పుడు వారిలో కలిగిన మార్పును ఆయన సూచించియుండవచ్చు.

“దేవ స్వభావము” వంటి పదజాలములు హెల్లేనీయులకు సంబంధించిన ఆలోచనలలో నుంచి తీసికొనిబడినవని అగుపిస్తుంది. తప్పించుకొనజాలని మానవ జీవితములోని దుర్నీతి గూర్చి పండితులైనవారు ఎంతో చర్చించారు. ఆత్మ సంబంధమైన ఏదో ఒక స్థాయిలో దైవిక విషయాల్లో లీనమగుట ద్వారా ఒకడు శరీర సంబంధమైన దుర్నీతి నుంచి తప్పించుకొనవచ్చునని తత్వసంబంధమైన తాత్వికులు ఉపదేశించారు పేతురుకైతే, దేవ స్వభావములో పాలివారగుట అనగా క్రీస్తునందుండుటయే అయియుండింది. వాగ్దానములు నెరవేరుట ద్వారా, మానవాళికి క్రీస్తు దేవునితో సమాధానమును మరియు

**దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును తప్పించుకొను మార్గమును** అనుగ్రహించాడు. "దురాశను అనుసరించుట వలన" అని కలుపబడిన మాటలు, పేతురు మనస్సులో శరీరము లోనగు భౌతిక దుర్నీతికి సంబంధించినది కాదు కాని నీతి నియమములకు సంబంధించిన దుర్నీతి ఉండిందని సూచిస్తున్నాయి. అటుతరువాత 2:19, 20లో, తీవ్రోద్రేకములకు పాల్పడుట మనుష్యులను దానికి బానిసలుగా చేస్తుందని పేతురు సూచిస్తున్నాడు. "దేవ స్వభావములో" పాలివారగుటకు ఒకడు "లోకమందున్న భ్రష్టత్వత" నుంచి తప్పించుకొనవలసి యుంటుంది. ఇవన్నీ కలిసి తరువాతి నైతిక నిషేధాజ్ఞలకు మూలాధారములగును.

క్రొత్త నిబంధన కాలమందంతటను పాలస్తీనాలోను దాని సరిహద్దులకు ఆవలను హెల్లేనీయుల ఆలోచనా ప్రపంచంలో చిక్కుకపోయిన అనేక మంది యూదులుండిరి. గనుక అపొస్తలుడు మరియు అతని విద్వాంసుడై యుండిన సహాయకుడు కూడ సువార్త ప్రకటింపబడుటలో గల సదుద్దేశము హెల్లేనీయుల ప్రపంచంలో ఉండిన యూదులైన విశ్వాసుల సమూహమునకు ప్రయోజనపడుటగాను వారు హెల్లేనీయుల ఆలోచనా ధోరణితో కూడిన భావనలను ఉద్దేశపూర్వకంగానే అనుకూలించుకొని యుందురు.[1]

**వచనము 5.** ఆయన దీనికి ముందటి వచనములలో ధృవీకరించిన విషయాల ఆధారంగా, అటుతరువాత పేతురు నీతి నియమములకు సంబంధించిన మందలింపులతో ముందుకు సాగాడు: **ఆ హేతువు చేతనే**, మీమట్టుకు మీరు **పూర్ణ జాగ్రత్తగలవారై** యుండవలెను. పేతురుహెల్లేనీయుల భాషను సత్వరమే క్రైస్తవ విశ్వాసమునకు అనుకూలించుకున్నప్పటికిని, నైతికతను దేవుని గూర్చిన జ్ఞానము నుంచి వేరుచేయడానికి ఏమాత్రమును ఇష్టపడలేదు. ప్రజలు ఎలా నడుచుకోవాలో దాని గూర్చి దేవుడు తగిన శ్రద్ధ వహిస్తాడు. గ్రీకు ప్రపంచంలో, నైతికతకును మతమునకును మధ్య ఉండిన సంబంధము చాలా సున్నితమైన విషయమై యుండింది. క్రీస్తునందలి జీవితము నిమిత్తము, ఉత్కృష్టమైన నైతిక సూత్రములపై ఆధారపడిన ప్రవర్తన ఆవశ్యకమై యుండింది. యేసు ప్రదర్శించిన మాదిరిని అనుకరించుచుండిన జీవితం రెండు పనుల విషయంలో ప్రయోజనకరంగా ఉండింది: (1) అది దేవుని నామమును మహిమపరచింది. (2) దానిని అవలంబించువానికి అది ఘనతను కలుగజేసింది. దేవుడు క్రైస్తవులకు తన గొప్ప వాగ్దానములను అనుగ్రహించాడు గనుక, వారు "దేవ స్వభావములో" పాలివారు గనుక, రాజీకి ఒడబడని సద్గుణముతో జీవించడానికి వారు "పూర్ణ జాగ్రత్తను" అనివార్యముగా అన్వయించవలసి యున్నది.

హెల్లేనీయులలో జ్ఞానులైనవారును తత్వశాస్త్రవేత్తలును వారి విద్యార్థులకు సద్గుణములకును మరియు దుర్గుణములకును సంబంధించిన జాబితాలను సమకూర్చడం, అదొక ప్రామాణికమైన వాడుకయై యుండింది. ఇదే అభ్యాసమును పౌలు మరియు పేతురు వారి పత్రికల్లో అవలంబించారు. 1 పేతురు 3:8, 9లో, అపొస్తలుడు దేవునికి ప్రీతికరమైన ప్రవర్తనను పేర్కొన్నాడు, మరియు 2:1లో మరియు 4:3లో, అతడు దుర్గుణముల జాబితా నివ్వడానికి పూనుకున్నాడు. పేతురిచ్చిన జాబితా విశాలమైన సూత్రములతో వ్యవహరిస్తుంది. అది చట్టపరమైన నియమావళిని మించినదై యున్నది. చట్టపరమైన నియమావళికి స్పష్టమైన హద్దులుంటాయి. ఉదాహరణ ఒకడు సంవత్సరమునకు ఒక మారు పస్కాను ఆచరించడానికి యెరూషలేములోని దేవాలయమునకు వెళ్లవలెనని శాసనము చెప్పినట్లయితే, వాడు దానికి

లోబడినాడో లేదో తెలిసికోడానికి కష్టంగా ఉండదు. ఒక శాసనము పట్ల చూపింపబడు విధేయతలో ఆత్మగత అంశము అత్యల్పం. పేతురిచ్చిన జాబితాలోని లక్షణములలో ఆత్మగత అంశము అధికతమం. ఒకడు ఎంత ఘనంగా ప్రతికినప్పటికిని, "నేను సరిగా జీవించాను. నా విశ్వాసమును కాపాడుకున్నాను. గనుక ఇక నుంచి ఎక్కువ నీతిగా జీవించడమే నాకు మిగిలిందని" వాడు చెప్పగల సమయం, సందర్భం ఎన్నుడూ ఉండదు.

పేతురిచ్చిన సద్గుణముల మధ్య గల సంబంధమును గ్రీకులో నుంచి ఆంగ్లములోనికి అనువదించడం కష్టతరం. "మీ విశ్వాసమునందు సద్గుణమును ... అమర్చుకొనుడి" అను మాటలు (KJV), ఒక సద్గుణము మీద మరొక సద్గుణమును వరుసగా పేర్చినట్టు ఉంచుకొనవలసి యున్నదను అర్థము నిచ్చుచున్నవి. ఇది మాటల మధ్య గల సన్నిహిత సంబంధమును తెలియజేయడం లేదు. **మీ విశ్వాసమునందు నైతిక ఆధిక్యమును చేర్చండి** అని అనువదించడం ద్వారా NASB దీని భావమును బహు చక్కగా హస్తగతం చేసుకున్నది. ప్రతి సద్గుణము దాని తరువాతి సద్గుణము పైకెక్కుటకు అనుకూలంగా ఉండు మెట్టువలె ఉండాలనేది దీని భావమై యున్నది. ఒకని "విశ్వాసము" వాడు "సద్గుణమునకు" వెళ్లడానికి సాధనమై యున్నది. "సద్గుణము" నుంచి ఒకడు "జ్ఞానమును" చేరుకొనును.

పేతురు జాబితాలోని ప్రతి మాటను ఆధారం చేసుకొని ఒక పుస్తకమునే రచింపవచ్చు. ఈ జాబితాను పేతురు "విశ్వాసము"తో మొదలుపెట్టి "ప్రేమ"తో మొదలుపెట్టి "ప్రేమ"తో ముగిస్తున్నాడు. క్రైస్తవుల చేత "విశ్వాసము" అంటె ఎక్కువ పరిశుద్ధమైనదిగా ఎంచబడు మాట మరొకటి లేదు. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే" అని వ్రాయడం ద్వారా, పౌలు విశ్వాసమును క్రైస్తవ గుర్తింపునకు పునాదిగా చేసాడు (ఎఫెసీయులకు 2:8). "విశ్వాసము" కార్యశీలకమైన పదము. హెబ్రీయులకు 11:1లో, గ్రంథకర్త ఒక ఊహాతీతమైన నిర్వచనమును ఇస్తున్నాడు: "విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది." అటుతరువాత, విశ్వాసమును నిర్వచించడానికి తాను చేస్తున్న ప్రయత్నం చాలదన్నట్టు, "విశ్వాసమనగా ఏమిటో నిర్వచించడానికి బదులుగా అది ఏమైయున్నదో మీకు చూపిస్తాను. విశ్వాసమనగా అతడు ప్రవర్తించాల్సిన విధంగా ప్రవర్తించిన హేబెలు అయియున్నాడు. విశ్వాసమనగా హనోకు. విశ్వాసమనగా నోవహు. విశ్వాసమనగా అబ్రాహాము" అని చెప్తుతున్నట్లున్నాయి తరువాతి మాటలు. "విశ్వాసము" మానసిక ఊహాతీతము కాదు; అది విశ్వాసము ఆమంత్రణముచేయు ప్రవర్తనతో అత్యంత సన్నిహితంగా ముడిపడి యున్నది. ఆకలితో అలమటించు ఒక చిన్న బిడ్డకు పిడికెడన్నము పెట్టుటగాని, సరికదా, బాప్తిస్మమందు ప్రభువును ధరించుకొనుటగాని ఈ చర్యల వెనుక గల విశ్వాసము నుంచి వేరుచేయబడజాలవు.

"విశ్వాసము" ద్వారా క్రీస్తు నొద్దకు వచ్చిన మీదట, తన పాఠకులు విశ్వాసమును "సద్గుణము" (*aretē*) అను తరువాతి సుశీలత పైకెక్కుటకు గల ఒక తరువాతి మెట్టుగా ఉపయోగించుకొనవలెనని వారిని విన్నవించుకున్నాడు. 1:3లో, దేవుడు విశ్వాసులను తన సొంత మహిమ మరియు సద్గుణము చేత పిలిచాడని అపొస్తలుడు ధృవీకరిస్తున్నాడు. క్రైస్తవులు దేవుడు ప్రదర్శించిన అదే "సద్గుణము"లో ఎదుగవలసి యున్నది. ఈ పదము శీలములోని సుస్థిరతను, ఆధారపడదగియుండుటను, మరియు అనుగుణ్యమును

సూచిస్తున్నాయి. విశ్వాసి వాని విశ్వాసమును దేవునియందుంచిన పిదప ఇది స్వభావసిద్ధంగా అబ్బుతుంది.

**జ్ఞానము** సంఘములలోనికి చొరబడినారని పేతురు పేర్కొనుచుండిన అబద్ధ బోధకులకు ఒక ప్రాముఖ్యమైన పదమై యుండిందని విదితమగుచున్నది. అపొస్తలునికి కూడ ఈ పదము ప్రాముఖ్యమైనదై యుండింది, కాని చెప్పుకోదగినంతగా అది తన జాబితాలో మొదటి పదము కాదు, సరికదా చివరి పదము అంతకన్నా కాదు. అన్యమతారాధికుల సద్గుణముల జాబితాలో, "జ్ఞానము"నకు తరచుగా ప్రథమ స్థానమీయబడింది. పేతురు రెండవ పత్రికలో, ఈ పదము "విశ్వాసము" మరియు "సద్గుణము" తరువాత వచ్చుచున్నది. 1:2, 3లో, దేవుని యందు విశ్వాసముంచుటకును, రక్షింపబడుటకును ఆవశ్యకమైన "జ్ఞానము"ను పేతురు సూచించినప్పుడు, ఆయన *epignōsis* అనే పదమును ప్రయోగించాడు, ఇది బహుశా ఈ పద రూపమునకు సంబంధించిన బలమైన రూపమై యుండవచ్చు. ఈ వచనములోని "జ్ఞానము" (*gnōsis*) క్రైస్తవ ఎదుగుదలకు తావిచ్చు ఆచరణాత్మకమునకు సంబంధించినదై యున్నది.

పేతురు ఘర్షణ పడిన అబద్ధ బోధకుల వలె, వారి "జ్ఞానము"తో ముగ్ధులైపోయిన కొరింథు పట్టణంలోని క్రైస్తవులతో పౌలు ఘర్షణ పడినాడు. పౌలు కొరింథీయులను గట్టిగా గద్దించాడు. "మనకందరికీ జ్ఞానమున్నదని మాకు కూడ తెలుసు" అంటూ పౌలు కొంటెం వ్యంగ్యంగా మాటలాడాడు. ఇంకా, "జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును" అని కూడ చెప్పాడు (1 కొరింథీయులకు 8:1). "విశ్వాసము"తో మొదలుపెట్టి, విశ్వాసము ద్వారా "సద్గునము"నకు చేరుకొనినట్లయితే, అప్పుడు మాత్రమే "జ్ఞానము" యోగ్యమైన ఒక క్రైస్తవ లక్ష్యమవుతుంది. అప్పటికీ, "జ్ఞానము" స్వయం ఆధిక్యతకు పిలుపునివ్వడం లేదు. "జ్ఞానము" ఇతర సద్గుణముల సందర్భములో కార్యరూపం దాల్చవలసిన ఒక సద్గుణమై యున్నది. ఒకరు దేవునిని మానవ ప్రతిరూపముగాను, ప్రతిరూపము లోనికిని మలచుటకు ప్రయత్నించడానికి అదొక సాధనమైనప్పుడు అది సద్గుణం కానేకాదు.

**వచనము 6. జ్ఞానము, ఆశానిగ్రహమునకు** నడిపిస్తుంది. పేతురు పేర్కొనుచున్న క్రైస్తవ సద్గుణములకును, పౌలు పేర్కొనిన "**ఆత్మ** ఫలమునకును" (గలతీయులకు 5:22, 23) సామాన్య సంబంధంగల లక్షణాలు మూడు మాత్రమే ఉన్నాయి. వాటిలో "విశ్వాసము" మరియు "ప్రేమ" రెండు లక్షణాలై ఉన్నాయి, అయితే గలతీ పత్రికలోని పదమును NASB "విశ్వసనీయత" అని అనువదించుచున్నది. రెండింటి మధ్య సామాన్య సంబంధంగల మూడవ మాట "ఆశానిగ్రహము" (*enkrateia*). "ఆశానిగ్రహము" అని అర్థమిచ్చు *enkrateia* ప్రయోగింపబిన క్రొత్త నిబంధనలోని ఒకే ఒక్క మరొక సందర్భం అపొస్తలుల కార్యములు 24:25లో కలదు, అచ్చట "నీతి, ఆశానిగ్రహము మరియు రానైయున్న తీర్పు" గూర్చి పౌలు అధిపతియైన ఫేలిక్సుతో తర్కించుచున్నాడు.

దేవుని ప్రజలు వారి కోరికలను మరియు సహజాతోద్వేగములను తమ అధీనంలో ఉంచుకొనవలెనని ఆయన ఆశిస్తున్నాడు. ఆయన ఆశిస్తున్నది సాధ్యమయ్యే పరిధిలోపలే ఉన్నది. మానవులు వారి కోపమును, వారి వ్యామోహమును, వారి ఆలోచనలను, మరియు వారి ప్రవర్తనను తమ అధీనంలో ఉంచుకొనగలుగుతున్నారు. ఈ సద్గుణమును

అభ్యసించుట సులువని పౌలుగాని పేతురుగాని సూచించలేదు. ఇతరుల కంటె కొందరు తమ ప్రగాఢ వాంఛలను తమ అధీనంలో ఉంచుకోడానికి ఎక్కువ కష్టపడుచుందురని అర్థమవుతుంది, ఏ సందర్భములోనైనా సరే, ఒకడు కోపము లేదా ఇతరమైన ఏ శోధనకైనను లొంగిపోయినప్పుడు వాడు ఎవ్విధంగాను క్షమింపబడడు. అది వాస్తవమైన ఎదురుచూపై యున్నదని అంగీకరించడం, ఒకడు "ఆశానిగ్రహము" గలవాడగుటకు మొదటి మెట్టైయున్నది. ఒకడు తనను తాను అదుపులో ఉంచుకొనగలడని మొదట గుర్తించాలి; అటుతరువాత దానిని అభ్యసించాలి.

క్రైస్తవ గుణశీలమునకు **సహనమును** కలుపుకోడానికి "ఆశానిగ్రాహబము" ఒక వేదికయౌతుంది. "Perseverance" (*hupomonē*) అనే పదమును KJV "సహనము" అని అనువదించుచున్నది. "సహనము" మరియు "పట్టుదల" కొన్ని పర్యాయములు వాటి అర్థంలో అతి సమీపంగా ఉన్నప్పటికిని, అతి తరచుగా "సహనము," సమానముగా నున్న భావోద్రేకములో ఆశాభంగముతో లేక ఉద్రేకముతో వ్యవహరించుటకుగల సామర్థ్యమై యున్నది. ఇట్టి అవగాహన ప్రకారమైతే, "సహనము" అనే అర్థమిచ్చు పదమునకు భిన్నమైన గ్రీకు మాట అవసరమవుతుంది. పేతురు ఎంపికచేసుకొనిన పదం, దీర్ఘాయుర్దాయం, సుస్థిరత, మరియు అచంచలమైన ఓర్పు మొదలైన వాటిని సూచిస్తుంది. అది క్రైస్తవులను నిరుత్సాహము గుండా బయటికి తసికొనివచ్చు లక్షణమై యున్నది, వారు శోధనలకు గురికాకూడదను పిలుపునిచ్చుచున్నది, వారు ఒప్పుకొనిన విశ్వాసములో కొనసాగునట్లు వారికి సహాయపడుతున్నది. "పట్టుదల" అనే అర్థం, పేతురు ప్రయోగించిన గ్రీకు పదమునకు మంచి ఎంపికయై యుంటుంది.

విశ్వాసములో పట్టుదలతో కొనసాగుచుండు క్రైస్తవుడు, **భక్తి** యను లక్ష్యమును వెంటాడును. ఈ పదము చర్య కంటె ఎక్కువగా చిత్తవృత్తివైపు మొగ్గుచూపుతుంది. దేవుడు ఎల్లప్పుడు నీ చెంతనే ఉన్నాడను చిత్తస్థైర్యాన్ని అది సూచిస్తుంది. అది ఆయనను జీవింతంలోని ప్రతి విషయంలోనికి ఆకర్షించు భక్తిపూర్వకమైన మనఃస్థితియై యున్నది. భక్తిగలవాడు కష్టతరమైన ఎంపికలను ప్రార్థనాపూర్వకంగా వంచిన తలతో తీర్మానించుకుంటాడు; జీవితంలోని సుఖసంతోషాలు దేవునితో కూడ చేయీ చేయీ కలిపి ఎదుర్కొనబడును. ఈ పదము యొక్క అర్థమునకు సంబంధించిన పరిధి "సద్గుణము" మరిఇయు "ఆశానిగ్రహము"తో అతివ్యాప్తమవుతుంది, ఈ పదము కొన్ని పర్యాయములు "క్రైస్తవ భక్తి" అనియు లేదా, "మతము" అనియు అనువదింపబడుతుంది. "దైవభక్తికి అనుగుణ్యమైన బోధ" అనే పదజాలములో, పౌలు 1 తిమోతి 6:3లో ప్రయోగించిన పదము ఇదే. 1 తిమోతి 6:11లో గల సద్గుణముల జాబితాలో, పౌలు దైవభక్తిని చేర్చాడు.

**వచనము 7.** నైతిక బోధనల అంశములను ఒక దాని పై మరొక దానిని నిర్మిస్తూ, పేతురు **సహోదర ప్రేమ** వైపు మళ్లాడు. దేవుని యెడల ఉండాల్సిన భక్తిని తోటి మానవుని యెడల ఉండాల్సిన పరోపకార, దయగల ప్రవర్తనలో నుంచి వేరుచేయకూడదు. ఈ సద్గుణముల వరుసక్రమము గమనార్హమైనదై యున్నది. ఒకడు తన పొరుగువాని యెడల కలిగియుండాల్సిన తన నడవడిలోని ఔచిత్యం మరియు దయ, **భక్తి** నుంచి కలుగును, "సహోదర ప్రేమ" అని అనువదింబడిన గ్రీకు పదము (*philadelphia*) ఆంగ్లము మాటలాడు అధికసంఖ్యాకులకు సుపరిచితమే. పెన్సిల్వేనియాలోని ఒక మహా నగరము "సహోదర ప్రేమ

నగరం," Philadelphia అని పిలువబడుతుంది. అది స్నేహశీలమైన, భావోద్రేకపూరితమైన ప్రేమ మధ్య సహోదరత్వమును చేర్చుతున్న ఒక పదమై యున్నది. వారు ప్రతి మానవుని ప్రేమిస్తూ, గౌరవిస్తూ, మరియు మర్యాద చూపించుచుండవలెనని యేసు తన శిష్యులకు ఉపదేశించాడు; కాని శిష్యులు తమ విశ్వాసమును వారితో కూడ పంచుకొనువారి విషయంలో గుండెకు అతుక్కపోయిన ఒక ప్రత్యేక బంధాన్ని కలిగియుంటున్నారు. ఈ విషయాన్ని పౌలు బహు చక్కగా చెప్పుచున్నాడు, "అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహమునకు చేరినవారి యెడలను మేలు చేయుదము" (గలతీయులకు 6:10).

జాబితాలోని చివరి మాట "ప్రేమ"ను వివరింపనవసరం లేదు, లేదా బహుశా అన్ని పదాల కంటే దీనినే ఎక్కువగా వివరించాల్సిన వుంటుంది. అద్భుతకరమైన ఈ సద్గుణమున్నియును **ప్రేమ**కు పునాదియై యుండవలెనని చెప్పుతూ పేతురు ముగిస్తున్నాడు. ప్రేమ, సమస్త విషయాలను అలుముకొను పదమై యున్నది, ఇది ప్రవర్తనకు సర్వోచ్ఛమైన క్రొత్త నిబంధన పదమై యున్నది. ప్రేమ, దేవుని ప్రజల సర్వోచ్ఛమైన గుణలక్షణమై యుండవలెనని యేసు సెలవిచ్చాడు (యోహాను 13:35). ఆజ్ఞలన్నిలోను, దేవుని ప్రేమించుట మరియు ఒకడు తన సాటి మనిషిని ప్రేమించుట అతి గొప్ప ఆజ్ఞయై యున్నదని యేసు సెలవిచ్చాడు (మార్కు 12:29–31). ఈ పదములోని లోతులను వెలికి తీయడానికి జ్ఞానులైనవారు అనేక పుస్తకములు రచించారు. "ప్రేమ" అనేది కనీసం అశ్రుపూరితమైన మనోభావన కంటె ఎక్కువైనదని మనము చెప్పుకొనవచ్చు. ఇది మనలను మనము మరొకరి స్థానంలో ఉంచుకొని, అది మనకు అననుకూలైనప్పటికిని, అతని శ్రేయస్సు కోసం చర్యలు చేపట్టడమవుతుంది. ఒకడు తన సొంత వ్యక్తిగత అవసరతలను అవతల పెట్టి ఇతరుల అవసరతలను తీర్చుట కొరకు చింతించు దిశగా వానిని నడిపించు సర్వోచ్ఛమైన పదమై యున్నది.

**వచనము 8.** ఆయన ఇంతకు క్రితమే ప్రయోగించిన పదాలు కేవలం ఊహాతీతమైనవి కావనే విషయాన్ని అపొస్తలుడు స్పష్టం చేసాడు; ఆయన ఒక సిద్ధాంతము గూర్చి మాటలాడుచుండలేదు. తన పాఠకులను మధ్యను పురుషలో సంబోధిస్తూ, ఈ సద్గుణములు వారికి కలిగి విస్తరించిన యెడల **అవి మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండచేయునని** పేతురు చెప్పాడు. కొందరు, తాము క్రైస్తవులై యున్నారని చెప్పుకొనుచు, "సోమరులు" మరియు "నిష్ఫలులునై" యుండిరనేది ఇందులోని ధ్వనింపై యున్నది. యాకోబు కూడ ఇదే విషయాన్ని ఇలా సెలవిస్తున్నాడు, "క్రియలు లేని విశ్వాసం నిష్ఫలమైనది" (యాకోబు 2:20). సిద్ధాంతపరమైన భావలను అవలంబించుట ద్వారా ఒకడు స్తోయికుల తత్వవేత్తయైనప్పటికిని, క్రైస్తవ్యమనేది భావనలను మరియు మాటలను సరిచేసినకొనడమును మించినదై యున్నది. అది జీవితమునే సరిచేసికొనడమై యున్నది. ఆక్షేపాలంకారమనేది, ఒక పదము లేదా విషయము యొక్క వ్యతిరేకార్థానికి వ్యతిరేకంగా చెప్పడమును రూఢిపర్చుట ద్వారా దానిని తెలియజెప్పే భాషా ఉపకరణమై యున్నది. పేతురు ఇటువంటి భాషా ప్రయోగం చేసాడు. ఈ సద్గుణములను నిర్మాణాత్మకముగా చెప్పినప్పుడు, ఇంతవరకు మనముందుంచబడిన సద్గుణములు క్రైస్తవునిని ప్రయోజకుడుగాను, ఫలప్రదమైనవాడుగాను చేయుననేది పేతురు సందేశమవుతుంది.

అబద్ధ బోధకులకు జ్ఞానముండినంతమాత్రాన అబద్ధ బోధలు చేయుటకు వారికి

హక్కు ఉండిందనే విషయాన్ని పేతురు సమ్మతింపలేకపోయాడు. వాస్తవానికి, వారికి జ్ఞానమున్నదని వారు సాధికారంతో చేయుచుండిన ప్రకటనలు, "నిరుపయోగము" మరియు "నిష్ఫలములునై" యుండినవి. అపొస్తలుడు 1:5–7లో మనముందుంచుచున్న సద్గుణముల చేత ప్రేరేపింపబడుట ద్వారా, దేవుని చిత్తమును నెరవేర్చుట, **మన ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన అనుభవజ్ఞానములో** ఆయన ప్రజలను ప్రయోజకులనుగాను మరియు ఫలప్రదమైనవారుగాను చేయును. అపొస్తలుడు 1:2, 3లో ప్రయోగించిన "జ్ఞానము" (*epignōsis*) అనే పదమునే మరొక పర్యాయం ప్రయోగిస్తున్నాడు. "అనుభవ" అనే పదమునకు గ్రీకులో దానంతట అదే సరైన అర్థమునిచ్చు ఏదైన ఒక నిర్దిష్టమైన పదము ఈ వచనములో లేకున్నప్పటికిని, "అనుభవ జ్ఞానము"ను అనుదించడం ద్వారా దాని అవగాహనను కైవశం చేసికోడానికి NASB ప్రయత్నించుచున్నది. "అనుభవ జ్ఞానము" యొక్క ఆశయము, స్వార్థపరాయణమునకు ఉపయోగపడు అబద్ద బోధకుల జ్ఞానమునకు తారతమ్యముగా, "మన ప్రభువైన యేసు క్రీస్తు" అయియున్నాడు. అది ఇతరులపై నుండు స్వాధీనమును సంపాదించుకొనుటకు ఉపయోగపడు సాధనము, లేదా ఆత్మాభినందనకు మూలాధారము కాదు. "అనుభవ జ్ఞానము" నైతిక నియమములకు సంబంధించిన ఫలమును కలుగజేస్తుంది. "పరిశుద్ధత" అనే పదము ఇచ్చట ప్రయోగింపబడలేదు, కాని 1 పేతురు 1:15, 16లో వర్ణింపబడిన అదే ప్రవర్తనను పేతురు విన్నవించుకొనుచున్నట్లు అగుపిస్తుంది. 1:3లోని జ్ఞానము యొక్క అశయము దేవుని మహిమయై యుండింది. ఈ వచనములోని జ్ఞానము యొక్క అశయము పరిశుద్ధతయై యున్నది.

**వచనము 9.** నిశ్చయత్మాకంగా, క్రైస్తవ సద్గుణముల అభ్యాసం ఒకనిని ప్రయోజకునిగాను ఫలప్రదమైనవానిగాను చేస్తుంది. వ్యతిరేకార్థకంగా, **ఇవి ఎవనికి లేకపోవునో వాడు ... గ్రుడ్డివాడును దూరదృష్టిలేనివాడునై యున్నాడని** పేతురు సెలవిచ్చాడు. ఒకడు నిష్ప్రయోజకుడు మరియు నిష్ఫలుడై యుండుట, వానిలో "ఇవి" (ఈ లక్షణములు) లేవని చెప్పుకొనడానికి అది సాక్ష్యమవుతుంది. క్రైస్తవుడైనవాని జీవితంలో సద్గుణములు లేవంటే, వాడు క్రైస్తవ సందేశమును వినుటకు, గ్రహించుటకు, మరియు దానిని అబ్బజేసుకొనుటకు విఫలుడయ్యాడని ప్రదర్శిస్తున్నాడు. వాడు చూచుచున్నాడని చెప్పుకొనినప్పటికిని, వాడు "గ్రుడ్డివాడై యున్నాడని" పేతురు చెప్పుచున్నాడు. ఏదైన ఒక విషయాన్ని గ్రహించుటకు విఫలుడగుటను సూచించడానికి గ్రుడ్డితనము ఒక సామాన్య రూపకాలంకారమై యున్నది (2 కొరింథీయులకు 4:4 చూడము).

ఈ పదజాలములోని పదముల మేళవింపు వింతైనదిగా ఉన్నది. ఆశాజనకమైన దృక్పథంలో, "గ్రుడ్డివాడును దూరదృష్టిలేనివాడును" అని వ్రాయడం అనావశ్యకమైందిగా అగుపిస్తుంది. అయితే ఇదే విషయం మహా ఘోరమైన పరిస్థితుల్లో పరస్పరం విరుద్ధమైందిగా ఉంటుంది. "దూరదృష్టిలేనివాడు" కొంత మేరకు చూడగలడు. ఒకడు "దూరదృష్టిలేనివాడును" అదే సమయంలో "గ్రుడ్డివాడునై" యుండజాలడు. "దూరదృష్టిలేనివాడు" (*muōpazō*) అని అనువదింపబడిన పదము అరుదైనది. ఈ పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే అగుపిస్తుంది. ఈ పదవ్యుత్పత్తి ప్రకరణం ఆధారంగా, దీని అర్థం "కళ్లు మిటకరించడం" లేక "కుళ్లు మూసుకొనడం" అయియున్నదని కొందరు తర్కించారు. అలాగైతే ఒకడు క్రైస్తవ బోధలు ఆశించు సత్యములు మరియు సాధికార అభ్యర్థనల విషయంలో తన కళ్లను

బుద్ధిపూర్వకంగా మూసుకొనడం ద్వారా గ్రుడ్డివాడగును అనేది దీని అభిప్రాయమై యున్నది. ఈ అర్థవివరణ ఆకర్షణీయమైందిగా ఉన్నప్పటికిని, ఒక పదమును నిర్వచించడానికి దీని పదవ్యుత్పత్తి ప్రకరణం ప్రమాదకరమైన విధానమై యున్నది. పేతురు బుద్ధిపూర్వకమైన గ్రుడ్డితనమును సూచించినట్లయితే ఆయన సమకాలీన ప్రయోగమునకు తెలియని విధానంలో ఈ పదమును ప్రయోగించుచుండెను. గ్రుడ్డితనమును నిర్దిష్టముగా పేర్కొనవలెననేది అపొస్తలుని తాత్పర్యమై యుండుట ఎక్కువ సంభావ్యమై యున్నది. అనగా, "ఇటువంటి వ్యక్తి గ్రుడ్డితనము ఏర్పడునంతటి దూరదృష్టిలేనివాడగును" అనేది ఇందులో గల అనగాహనయై యున్నది. NIV బైబిలు అనువాదం ఈ మాటల వరుసక్రమమును తారుమారు చేయుటకు ఇటువంటి అర్థవివరణయే హేతువైయున్నదని అర్థమవుతుంది.

"దూరదృష్టిలేనివారి" గూర్చి పేతురు ఏమని సెలవిస్తున్నాడు? ఈ రూపకాలంకారం మన యెదుట ఎటువంటి పటమును చిత్రీకరిస్తుంది? "దూరదృష్టిలేనివాడు" దగ్గరగా ఉన్న వస్తువులను మాత్రమే చూడగలడు. వాడు తత్క్షణ పరిణామములను మాత్రమే చూచును. వాడు ఆ క్షణంలో కలుగు కుతూహలం, లభించు ఆమోదం, లేదా సంతృప్తి గూర్చి మాత్రమే చింతిస్తాడు. వాని క్రైస్తవ గుణశీలం లోతైనది కాదు, క్రైస్తవ సిద్ధాంతముల యొక్క అంతర్భావముల గూర్చిన గ్రహింపు వానికి లేదు. సిద్ధాంతమనేది వానికి బాధాకరమైన దారిమళింపై యున్నది. వాడు ఆలోచించాలని ఆశించడు; దేవుని యొద్దకు స్పర్శచేత లభించు అనుభవంతో చేరుకోవాలని ఆశిస్తాడు. వాని మనస్సు నిమగ్నమై యుండాల్సిన విషయాలకు ప్రత్యామ్నాయంగా భావోద్రేకముతో కూడిన అనుభవాలు చోటుచేసుకుంటాయి. ఏదైన ఒక విషయమై దేవుడు సెలవిచ్చిన దాని కంటె వాడు అనుభూతి చెందునదే వానికి అత్యంత ప్రాముఖ్యమై యున్నది. దేవుడు సెలవిచ్చిదేమిటో వానికి తెలియదు; సరికదా, తెలిసికోవాలను శ్రద్ధయైనా చూపించడు. దురదృష్టవశాత్తు, దూరదృష్టి లేకపోవడం క్రైస్తవ్యం పేరుతో సమకాలీన పాశ్చాత్య సంస్కృతిలో కొనసాగుతున్న సంగతుల గూర్చి దురదృష్టవశాత్తు, దూరదృష్టి లేకపోవడం క్రైస్తవ్యం పేరుతో సమకాలీన పాశ్చత్య సంస్కృతిలో కొనసాగుతున్న సంగతుల గూర్చి నిజాయితీగా సరైన విషయమే అయియున్నది.

క్రైస్తవ సద్గుణములను అభ్యసించుటలో విఫలుడగుట మాత్రమే "దూరదృష్టి లేకపోవడం" కాదు, అది కృతజ్ఞతలేనితనమునకు కూడ ఒక సూచనయై యున్నది. ఇటువంటి వాడు **తన పూర్వ పాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచిపోయాడు**. దైవభక్తితో కూడిన జీవితం చెప్పుకోదగినంత వరకు జ్ఞాపకము మరియు కృతజ్ఞత యొక్క ఫలితమై యున్నది. దేవుడు వారిని ఐగుప్తు దేశము నుంచి విడిపించాడని జ్ఞాపకము చేసికొంటూ, ఇశ్రాయేలీయులు సబ్బాతు దినమును ఆచరించవలసినవారై యుండిరి (ద్వితీయోపదేశ కాండము 5:15) వారు నిస్సహాయులు మరియు దుర్బలుల యెడల దయగలవారై యుండవలెనని ప్రజలకు ఆజ్ఞాపించిన మీదట, మోషే "నీవు ఐగుప్తు దేశములో దాసుడవై యున్నప్పుడు, నీ దేవుడైన యెహోవా నిన్ను విమోచించెనని జ్ఞాపకము చేసికొనవలెనని" రచించాడు (ద్వితీయోపదేశకాండము 15:14). దైవభక్తి గూర్చి గొప్పగా చెప్పుకుంటున్నప్పటికిని, వాడు దేవ స్వభావమును ధరించునట్లు దేవుడు వానిని పవిత్రము చేసాడనే విషయాన్ని క్రైస్తవ సద్గుణములు లేనివాడు "మరచిపోయాడు" (1:4). వాడు పాపములోనే కొనసాగుట వలన దేవుడు వానిని పరిశుద్ధ జీవితం జీవించడానికి పిలుపునిచ్చాడను విషయాన్ని వాడు

"మరచిపోయాడని" చెప్పుకోడానికి నిదర్శనమై యున్నది.

## నిత్య రాజ్యములోనికి ప్రవేశించుట (1:10, 11)

**[10]అందువలన సహోదరులారా, మీ పిలుపు ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. [11]మీ రిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు. అలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును.**

పిలువబడి శుద్ధిచేయబడిన పిదప, క్రైస్తవులు వారి ఏర్పాటును కోల్పోవుటకు అవకాశము కలదు. పేతురు పాఠకులు తమ క్రైస్తవ ప్రయాణాన్ని ప్రారంభించారు, కాని అబద్ధ బోధకులు వారి మార్గంలో గంభీరమైన అడ్డంకులను ఉంచారు. క్రైస్తవులంటె నలుగురు ఒక చోట చేరి దేవుని మార్గములను తీరికగా చర్చించుకొను మంచి ప్రజా సమూహము అన్నంత వరకు వారు క్రైస్తవ్యమును చులకనైన విషయంగా చేయడానికి శోధింపబడ్డారు. అయితే దేవుడు దీనిని మించి ఆశిస్తున్నాడు. క్రైస్తవ విశ్వాసమును ఒప్పుకొనుటకు జీవితం సంస్కరింపబడుట ఆవశ్యకమైన ఒక పరిణామమై యున్నది. దేవుడు మనలను పిలిచాడు; గనుక క్రైస్తవులమైన మనము ఆ పిలుపునకు ప్రతిస్పందించాల్సి వున్నది. ఓర్పుతో కూడిన ప్రయత్నం ప్రస్తుత ఆవశ్యకతయై యున్నది.

**వచనము 10.** సంక్లిష్టమైన సమయాల్లో అతని ఉపదేశాల్లోను ఉత్తరములలోను, పేతురు **సహోదరులారా** అనే మాటను (అపొస్తలుల కార్యములు 2:29; 3:17; 15:7;) లేదా ఇదే విధమైన "ప్రియులారా" అనే పదమును (1 పేతురు 2:11; 4:12; 2 పేతురు 3:1, 8, 14, 17) ప్రవేశపెట్టుచుండిన అలవాటు కలిగియుండెను. "సహోదరులారా" అనే మాట అపొస్తలుడు తన మనస్సులోని మాటల్లో మరియు హృదయ తలంపుల్లో తన పాఠకులతో ఏకీభావముగలవాడై యుండెనని జ్ఞాపకముచేస్తుంది. ఆయన చేయుచుండిన మనవిలో పైకి అర్థంకాని ఒక ప్రయోజనం లేదు, దాగియుండిన చర్చనీయాంశం ఏదీ లేదు. దేవుడు వారిని పిలిచాడనియు, వారికి తన గొప్ప వాగ్దానములను అనుగ్రహించాడనియు అపొస్తలుడు చెప్పుచున్నాడు. వారు దేవ స్వభావములో పాలివారగునట్లు అతడు చేసాడు, కాని వారు ఆయన ఆశీర్వాదములలో ఆశింపబడినంతగా ఆనందించాలని ఆశించలేదు.

శత్రువు శక్తిమంతుడు. దేవుడు పిలుచుట మరియు ఏర్పరచుకొనుట యను విషయాలను చులకునగా చూడవద్దు. పొందుకొనబడిన రక్షణ పోగొట్టుకొనబడవచ్చు. కాబట్టి, **మీ పిలుపును మరియు ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడని** అపొస్తలుడు చెప్పుచున్నాడు. 5 వచనం మొదలుకొని 9వ వచనం వరకు కూడ శ్రద్ధాళు గూర్చిన విన్నపము కలదు.

మానవుల స్వేచ్ఛాపూర్వకమైన ఎంపికలతో కూడ దేవుని సార్వభౌమత్వము ఎంతో ఎక్కువ సున్నితముగా సన్నిహితమైయున్న పరిస్థితిని సూచించు వచనము దీని కంటె మరొకటి క్రొత్త నిబంధనలో అరుదుగా అగుపిస్తుంది. నశించినవారు క్రీస్తు నొద్దకు వచ్చి దేవుని **పిలుపు మరియు ఏర్పాటు** ద్వారా జీవమును కనుగొందురు. దేవుడు మానవులను

తన రాజ్యము నిమిత్తమై "ఎలా పిలుస్తాడు మరియు ఎలా ఏర్పరచుకుంటాడు" అన్నదే ప్రశ్నయై యున్నది. ఆయన ఏర్పాటు యాదృచ్ఛికమైనదై, దైవాదేశమై, గత నిత్యత్వంలో చేయబడిన సార్వభౌమ ఏర్పాటై యున్నదా, లేక దేవుడు ప్రజలను సువార్త ద్వారా పిలిచి ఏర్పరచుకుంటాడా? రెండవది సత్యమైనట్లయితే, క్రీస్తు సందేశము విను ప్రతి ఒక్కరు తీర్మానము చేసికొనుటకు పిలువబడుతున్నారని అర్థమవుతుంది. సందేశము విని దానికి విధేయులగువారు, ఆ వాస్తవమునుబట్టి, ఎంపిక చేసుకొనబడి ఏర్పరచుకొనబడినవారై యున్నారు. దేవుని పిలుపు ఒక తల్లి తన ఇరువురు బిడ్డిలను భోజనానికి పిలిచే పిలుపుతో సామ్యముగలదై యున్నది. ఈ ఇరువురిలో ఒకడు ఏదో ఒక పనిలో నిమగ్నమైయున్నందున భోజనానికి రాలేదు. కాని రెండవ వాడు పరుగెత్తుకొని భోజనపు బల్లయొద్దకు వచ్చాడు. ఆమె ఇద్దరు బిడ్డలను పిలిచింది, కాని భోజనపు బల్లయొద్ద కూర్చున్నవాడే సరైన విధంగా పిలువబడినాడు.

థెస్సలొనీకయలోని క్రైస్తవులు, వారికి సువార్త ప్రకటింపబడుట ద్వారా పిలువబడినారని పౌలు చెప్పుచున్నాడు (2 థెస్సలొనీకయులకు 2:14). దేవుడు చొరవ తీసుకున్నాడు. ఆయన సకల మానవులకు సంబంధించిన ఒక సందేశంతో వచ్చాడు. సువార్తను వినువాడు దానిని అంగీకరించి దానికి విధేయుడవుతాడు లేదా దానిని తిరస్కరిస్తాడు (రోమీయులకు 2:8-9; 2 థెస్సలొనీకయులకు 1:6-8; 1 పేతురు 4:17). ఈ ఆలోచనను పేతురు ఈ వచనంలో యింకా కొంచెం ఎక్కువ వర్ణిస్తున్నాడు. విశ్వాసియైనవాడు "విశ్వాసమునకు విధేయుడగునట్లు" ఆత్మ చేతనముతో కూడిన తీర్మానము చేసికొనుట మాత్రమే కాదు (రోమీయులకు 1:2-7; 16:25-27), కాని వాడు **తన** "పిలుపును మరియు ఏర్పాటును" **నిశ్చయము చేసికొనుటకు** "మరి జాగ్రత్తపడవలెనని" ఆయన చెప్పుచున్నాడు. సువార్త యొక్క విధివాచకముల యెడల మానవులు ప్రదర్శించు ప్రతిస్పందన, వారు దేవుని చేత పిలువబడడినవారై యున్నారనుటకు మాత్రమే కాదు కాని వారు పిలువబడినవారుగా కొనసాగుదురనియు తీర్మానించు అంశమై యున్నది.

NASB "ఆయన" అనే పదమును అనువాదములో చేర్చుట మాత్రమే కాదు, అది ఆ పదమును పెద్ద అక్షరములతో వర్ణిస్తుంది, గనుక పిలుచుటలో గల దేవుని చర్య చర్చనీయాంశమై యున్నదనే అభిప్రాయమును తెలియజేస్తుంది. వాస్తవానికి, మధ్యమ పురుషలో బహువచనముగా నున్న "మీ" అనే పదము ఈ మాటలతో సంబంధముగల ఒకే ఒక్క సర్వనామమై యున్నది. ఇంకా, "చేసికొనుట" అనగా, "నిశ్చయము చేసికొనుట" అనేది గ్రీకు భావ వాచిప్రయోగమై యున్నది. ఈ సందర్భములో, NASB అనువాదకుల గూర్చిన కేల్వినులకు సంబంధించిన పూర్వాభిప్రాయము విదితమగుచున్నది. దీనికి ముందటి వచనంలో (1:9), విశ్వాసియైనవాడు చర్చింపబడుచుండిన విషయమై యుండెను. వారు క్రీస్తు నొద్దకు వచ్చినప్పుడు వారనుభవించిన "పిలుపును మరియు ఏర్పాడును" నిశ్చయపర్చుకొనుటకు విశ్వాసులు శ్రద్ధగలవారై యుండవలెనని పేతురు వారిని బతిమాలుచుండెను. ఇవే మాటలను "మీ పిలుపును మరియు ఏర్పాటును నిశ్చయపర్చుకొనుటకు మీ శాయశక్తులా ప్రయత్నించడానికి శ్రద్ధాళువుగలవారై యుండుడని" అనువదిస్తే అది యింకా ఎక్కువ శ్రేష్ఠమైన అనువాదమవుతుంది.

ఆయన చెప్పుచుండిన విషయాన్ని నొక్కివక్కాణించడానికి, **మీ రిట్టి క్రియలు**

**చేయువారైతే, ఎప్పుడును తొట్రిల్లరు** అనే పదజాలములను పేతురు చేర్చుతున్నాడు. తొట్రిల్లడమనేది వాస్తవమైన సాధ్యతయై యున్నది. కొన్ని పర్యాయములు మానవులు "సత్యము విషయము తప్పిపోదురు" (2 తిమోతి 2:17-18).అందుచేతనే పేతురు శ్రద్ధాళువు గూర్చి బతిమాలుతున్నాడు. పేతురు పాఠకులు దేవుని "పిలుపును మరియు ఏర్పాటును" ఎంతకాలం ఆనందంగా అనుభవిస్తారు? ఈ ప్రశ్నకు సమాధానంగా, "మీ రిట్టి క్రియలుచేయువారై యుండునంత వరకని" పేతురు సెలవిస్తున్నాడు. అనగా, వారి "పిలుపును మరియు ఏర్పాటును" వారు కోల్పోవుట, "ఇట్టి క్రియలు" అభ్యసించుటలో విఫలులగు పరిస్థితి యొక్క పరిణామమై యుండుననేది ఇందులోని అంతర్భావమై యున్నది. "ఇట్టి క్రియలు" అనగా పేతురు ముందటి వచనములలో వర్ణించిన క్రైస్తవ సద్గుణములని అర్థం. క్రైస్తవుడై యుండుట మేధావి సంబంధమైన ఆట కాదు. అది పేర్కొనబడిన పదజాలములను సరిగా పాటించుటను మించినదై యున్నది. అది క్రీస్తుతోను ఆయన బోధలతోను పొంతనగల గుణశీలమును రూపొందించుకొనుటయై యున్నది.

**వచనము 11.** విశ్వాసి "ఇట్టి క్రియలను" అభ్యసించినప్పుడు, వాడు "ఎప్పుడును తొట్రిల్లడు." **అలాగున** మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు యొక్క **నిత్య రాజ్యములో ప్రవేశము** మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును. సంఘము విషయంలో ప్రయోగింపబడిన రూపకాలంకారము లన్నింటిలోను (ఉదాహరణ "శరీరము," "కుటుంబము," "ఇంటివారు," "ఆలయము"), "రాజ్యము" అనేది అతి సామాన్యమైనదై యున్నది. ప్రవక్తలు సమాధానము ఏలుచుండు ఒక రాజ్యము కొరకు ఎదురుచూసారు (యెషయా 9:6, 7 చూడము). బాప్తిస్మమిచ్చు యోహాను, "పరలోక రాజ్యము సమీపించియున్నదని" ప్రకటిస్తూ బయలుదేరాడు (మత్తయి 3:2). పౌలు ప్రకారం, దేవుడు మనలను "తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసాడు" (కొలొస్సయులకు 1:13). సంఘము క్రొత్త నిబంధనలో "నిత్య రాజ్యము" అని పిలువబడింది ఇచ్చట మాత్రమే[2] అయితే సంబంధిత విశేషణం సర్వసాధారణంగా నిత్య మహిమ (2 కొరింథీ 4:18) మరియు నిత్య రక్షణ (హెబ్రీయులకు 5:9-10) వంటి ఇతర విషయాలకు అన్వయింపబడుతుంది. "నిత్య రాజ్యము" అనేది పునరుత్థానము తరువాతి మొట్టమొదటి పెంతెకొస్తు దినాన వ్యవస్థాపితమయ్యింది. మొట్టమొదటిసారి, అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయంలో ప్రజలు, "మేమేమి చేతుము?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా, "మీరు మారు మనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమును బాప్తిస్మము పొందుడని" వారికి తెలియజెప్పబడింది (అపొస్తలుల కార్యములు 2:37, 38). రక్షింపబడినవారు నెలకొల్పబడిరి, నేటికిని నెలకొల్పబడును, **మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు** యొక్క "నిత్య రాజ్యమును" వ్యవస్థాపిస్తూనే యున్నారు.

క్రైస్తవ సద్గుణములను అభ్యసింపనివారు తొట్రిల్లుదురు. ఈ విధంగా వారు తమ పిలుపును మరియు ఏర్పాటును కూడ పదిలపర్చుకొనడంలో విఫలులగుదురు. ఏ ఒక్కడైనను తొట్రిల్లి పడిపోవలసిన అవసరమే లేదని 10వ మరియు 11వ వచనం స్పష్టంగా తెలియజెప్పుచున్నవి. దేవుడు అనుగ్రహించుట మాత్రమే కాదు, కాని అనుగ్రహించిన "నిత్య రాజ్యములోనికి" ప్రవేశమును **సమృద్ధిగా అనుగ్రహించాడు**. సంబంధిత చొరవ దేవునికే చెందును. రాజ్యము నిత్యమైంది ఎందుకనగా ఈ యుగములోని సంఘము

ప్రభువు తిరిగి వచ్చినప్పుడు పొందబడు మహిమగల రాజ్యముగా విలీనమవుతుంది. క్రొత్త నిబంధన యందంతటను క్రీస్తు యందలి జీవితము యొక్క "ఇదివరకే, కాని ఇంకను (సంభవించలేదు)" అనే విశేషాంశం ఒకటి అగుపిస్తుంది. ఒక ప్రక్క ప్రస్తుత కాలములో విశ్వాసులు దేవుని రాజ్యము యొక్క ఆశీర్వాదములను ఆనందంగా అనుభవిస్తున్నారు. వారు దేవునితో నిత్య సంబంధమును కలిగియుండుటకు మొదలుపెట్టారు. మరొక ప్రక్క, దేవునితో కలిగియుండబడనై యున్న అనంతకాల విశ్రాంతి మరియు సమాధానము ఎదురుచూడబడుతుంది. ఈ జీవితంలోను రాబోవు జీవితంలోను, ప్రతిఫలము యొక్క మహదైశ్వర్యము జీవితము యొక్క సత్యసంబంధత్వమునకు క్రమానుపాతంలో ఉన్నది.

### గుర్తుచేయుట (1:12-15)

**12కాబట్టి మీరు ఈ సంగతులను తెలిసికొని మీరంగీకరించిన సత్యమందు స్థిరపరచబడియున్నను, వీటినిగూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను. 13-14మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు నాకు సూచించిన ప్రకారము నా గుడారమును త్వరగా విడిచి పెట్టవలసివచ్చుననియెరిగి, నేను ఈ గుడారములో ఉన్నంతకాలము ఈ సంగతులను జ్ఞాపకముచేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచుకొనుచున్నాను. 15నేను మృతిపొందిన తరువాత కూడ మీరు నిత్యము వీటిని జ్ఞాపకముచేసి కొనునట్లు జాగ్రత్తచేతును.**

ఈ సమయాన పత్రికలో, పేతురు సంబోధిస్తున్న ధోరణిలో ఒక అర్థాంతర మార్పు కనబడుతుంది. ఆయన ఆసక్తిగల ఒక ఉపదేశకునివలె, దేవుని మహిమను మరియు గుణాతిశయమును తన పాఠకులతో పంచుకొనుచుండిన సాటి ప్రయాణీకునివలె రచించాడు. వారు శ్రద్ధాళువుగలవారై యుండవలెనని అట్టి సామర్థ్యంతో వారని విన్నవించుకొన్నాడు. వారి విషయంలో నెరవేరిన అమూల్యములునైన వాగ్దానముల గూర్చి అదివరకే ఆయన వారికి గుర్తుచేసాడు. వారు ఒక ప్రక్క దేవుని వాగ్దానముల వలన కలుగు మేళ్లను ఆనందంగా అనుభవిస్తూనే, మరొక ప్రక్క క్రైస్తవ సద్గుణములను అభ్యసించుట వలన మరి గొప్ప ఆశీర్వాదములను సహితము వారనుభవించవలెనని ఆయన ఆశిస్తున్నాడు.

స్థిరమైన పునాది వేసిన మీదట, అపొస్తలుడు వ్యక్తిగత విషయాలవైపు మళ్లాడు. వృత్తాంతమును ఇప్పుడు ప్రభువుతో కూడ సన్నిహితముగా నుండిన వాని వలె రచిస్తున్నాడు. యేసుతో కూడ ఆయన అనుభవించిన కొన్ని అనుభవములను వారి ముందర ప్రదర్శిస్తున్నాడు. సంభవించిన సంఘటనలు అలవోకగా సంభవించలేదు. ఆయన తన అధికారమును బలపర్చుచుండిన సంఘటనలను తెలియజేస్తున్నాడు. ఆయన ప్రభువును స్వయంగా, శరీర రీతిగా ఎరిగియుండినందు వలన సంఘముల లోనికి చొరబడిన అబద్ధ బోధకులను సరిగిద్దుటకు అపొస్తలునికి హక్కుండింది.

**వచనము 12.** ఏథెన్సులో "ఏదో యొక్క క్రొత్త సంగతి చెప్పుటయందును వినుటయందును మాత్రమే తమ కాలము గడుపుచుండిన" తత్వశాస్త్రవేత్తలుండిరని లూకా రచించాడు (అపొస్తలుల కార్యములు 17:21). దీనికి తారతమ్యముగా, తన దగ్గర క్రొత్త

విషయమేదియు లేదని పేతురు తన పాఠకులకు అభయమిస్తున్నాడు. విశేషంగా, వారు ఇదివరకే మొదటి నుంచి విశ్వసించిన విషయాలను వారికి గుర్తుచేయాలని ఆయన ఆశిస్తున్నాడు. **వీటి గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నానని** అపొస్తలుడు రాస్తున్నాడు. ఇదే ప్రధానాంశానికి పేతురు 3:1లో మళ్లీ వస్తున్నాడు: "మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకముచేసి నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను" అని అపొస్తలుడు రచించాడు.

"జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును జ్ఞాపకముచేయడం ద్వారా" మనస్సులను రేపుటను గురిగా పెట్టుకున్న విషయం క్రైస్తవ బోధల్లో ఎక్కువ భాగం ఉన్నదని ఆయన గమనించిన సంగతిని ఫ్రెడ్ బి. క్రడ్డోక్ చెప్పుతున్నాడు.[3] సంఘ సమూహములుగా జరిపింపబడు ఆరాధనల్లో, మోషే ఐగుప్తులో ఉన్నపప్పటి చిన్న నాటి కథలు, అరణ్యములో సంచరించుచుండిన ఇశ్రాయేలీయులు, దావీదు మరియు గొల్యాతు, ప్రవక్తలు, బబులోను చెర, బాప్తిస్మమిచ్చు యోహాను, యేసు ఉపదేశించిన ఉపమానములు, ప్రభువు పునరుత్థానడగుటలో గల ఉత్తేజం, మరియు క్రైస్తవ్యము వ్యాపించుట మొదలైన విషయాలను బోధకుడు బోధిస్తుంటాడు. ఇలాంటి సందేశములను వినుచుండు అధిక శాతం శ్రోతలకు, వీటిలో క్రొత్త విషయమేదియు లేదు. అందరూ వింటారు, అదరి విశ్వాసం వారి వారి హృదయాల్లో బలపర్చబడుతుంది. ఇవన్నీ విన్న శ్రోత, "ఔను కదా, ఈ కథలన్నీ నా జనుల కథలే. మనమేమై యున్నామో, మనమేమి నమ్ముతున్నామో ఇవి మనకు తెలియజెప్పుచున్నవి. అవి మన నిరీక్షణను నిర్వచిస్తూ మనలో మంచితనాన్ని పురికొల్పుతున్నాయి" అని అనుకోకుండానే తనలో తాను నెమరువేసుకుంటాడు.

ఈ వచనమును మొదలు పెట్టుచున్న ఎబ్బెట్టైన గ్రీకును అనువాదములు అంతగా సూచించుట లేదు. పేతురు భవిష్యత్ కాలమును ప్రయోగించాడు, కాని "నేను ఎల్లప్పుడు సిద్ధముగా ఉండనై యున్నాను," లేదా "నేను ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుటకు సిద్ధపడి ఉంటాను" అనే మాటలను అర్థం చేసికొనడం కష్టంగా ఉన్నది. ఇందులోని గ్రీకు ఎబ్బెట్టుగా ఉన్నందువలన, అపొస్తలుని భావమేమిటో తెలిసికొనడం కష్టతరంగా ఉన్నది.[4] NASBలోని పాఠాంతరము సందర్భమును పరిగణిస్తున్నది. గనుక "ఈ విషయాలను మీకు జ్ఞాపకము చేయడానికి నేనెల్లప్పుడు ప్రయాసపడుదునని" అది చెప్పుతున్నది. పేతురు తలపెట్టిన ప్రయాసములో ప్రస్తుతము తాను రాస్తున్న పత్రిక కలిసియున్నది, కాని 15వ వచనం నుంచి చూచినట్లయితే ఆయన చేపట్టాల్సిన ఇతర ప్రయత్నములు కూడ ఇతని మనస్సులో ఉండినవని అగుపిస్తుంది (1:15పై గల వ్యాఖ్యానము చూడుము).

జ్ఞాపకముంచుకొనవలెనను విషయమును జ్ఞాపకముచేయడంలో తగు జాగ్రత్త వహించాడు. ఆయన తన పాఠకులను సాటి భాగస్వాములనుగా చేసికొని వారిని మిత్రమండలి సభ్యులనుగా ఆలింగనము చేసుకున్నాడు. జ్ఞాపకముంచుకొనవలెనను విషయమును జ్ఞాపకము చేయుచుండినవి తన పాఠకుల విశ్వాసము, సరికదా వారి జ్ఞానమును గూర్చిన అభ్యారోపములై యుండలేదు. **మీరు ఈ సంగతులను తెలిసికొని, మీరంగీకరించిన సత్యమందు స్థిరపరచబడి యున్నను**, జ్ఞాపకమ చేసికొనవలెనను విషయాన్ని జ్ఞాపకము చేయునవి ముఖ్యమైనవై యున్నవని పేతురు చెప్పుచున్నాడు. నిస్సందేహంగా, అబద్ధ బోధకులు కొన్ని క్రైస్తవ సమాజముల లోనికి చొచ్చుకొని వెళ్లారు. అపొస్తలుడు చాతుర్యంతో

తన పాఠకులను ఒక సర్వసాధారణమైన హేతువులో చేజిక్కించుకున్నాడు. వారు అపొస్తలుల బోధలు విన్నారు గనుక, అబద్ధ బోధకుల బోధలను మరియు వారి మార్గములను ఆలింగనము చేసుకొనుట కంటె, అపొస్తలుల బోధలనే అంటిపెట్టుకొని యుండుట మేలని వారు బాగా ఎరిగియుండిరి. వారు "సత్యమందు స్థిరపరచబడి యుండిరి." "సత్యము" గూర్చి మాటలాడుటకు పేతురు ఎవ్విధంగాను వెనుకంజవేయలేదు. సమస్త "సత్యమును" సాపేక్షమైనదానిగా చేయడానికి ఆధునిక సంస్కృతికి సంబంధించిన ఉన్ముఖతలకు ఆయన ఆమడ దూరంలో ఉండెను. క్రీస్తునందు "సత్యము" వారికి &oదుబాటులో ఉండిందని తన పాఠకులకు ఎటువంటి సందేహమైనను లేకుండింది.

**వచనము 13.** పేతురునకు తన అపొస్తలత్వ బాధ్యత గూర్చిన అవగాహన ఉండింది. వారిదివరకే పొందిన సందేశమునకు మళ్లునట్లు వారిని మరలా మళ్లించుట **న్యాయమని**, లేక చేయాల్సిన సరైన పనైయున్నదని యేసు క్రీస్తు అపొస్తలుడుగా ఆయన దానిని **యెంచాడు**. అది ఆయన చేయాల్సిన సరైన విషయమై యుండింది ఎందుకనగా **ఈ ఇహలోక గుడారము** తాత్కాలికమైందని పేతురు ఎరిగియుండెను. జ్ఞాపకము చేసికొనవలెనను విషయాన్ని వారికి జ్ఞాపకము చేయడానికి ఆయనకు "ఈ గుడారములో" ఉన్నంత కాలము ఎక్కువ అవకాశములు లభించవేమో అని పేతురు సూచిస్తున్నాడు. పేతురు మొదటి పత్రికలో తన పాఠకులు "పరదేశులు" మరియు "ప్రవాసితులు" అయియుండిరి. ఈ పత్రికలో ఒక "గుడారముగా" రక్తమాంసములతో కూడిన దేహము గూర్చిన ప్రస్తావన జీవితం ఒక యాత్ర అనే అవగాహనను కొనసాగిస్తుంది. అది పాత నిబంధనలో లోతుల్లోనికి పాతుకపోయిన వేళ్లతో కూడిన దైవశాస్త్ర సంబంధమైన ప్రధానాంశమై యున్నది. అదే సమయంలో, ఇది హెల్లేనీయుల గ్రంథకర్తల రచనల్లో ఒక సామాన్యమైన ప్రధాన భావమై యుండింది.

యెరూషలేములో ఉన్నా లేదా రోమా పట్టణంలో ఉన్నా, క్రైస్తవ సమాజమునకు నాయకుడై యుండుట ప్రమాదకరమైన పరిస్థితై యుండింది. స్తెఫెను (అపొస్తలుల కార్యములు 7:58, 59). మరియు యాకోబు (అపొస్తలుల కార్యములు 12:1, 2) అదివరకే హతులయ్యారు. మరణ ముఖద్వారములను పేతురు ముఖాముఖిగా ఎదుర్కొన్నాడు (అపొస్తలుల కార్యముల 12:3, 4). "ఇహలోక నివాసము" అని అనువదింపబడిన పదము "గుడారము" (*skēnōma*) అనే అక్షరార్థము నిచ్చుచున్నది. ఇదొక ఆకర్షణీయమైన రూపకాలంకారమై యున్నది, కాని నేటి ఆధునిక సంస్కృతికి అది పొంతనగల అర్థాన్నిచ్చుట లేదు. పేతురుకైతే రక్తమాంసములతో కూడిన తన దేహము ఒక తాత్కాలిక నివాసస్థలమై యుండింది, అవసరమైతే మరణించాల్సిన సమయం వచ్చినప్పుడు దానిని బలవంతంగా వదిలిపెట్టి వెళ్లగల చోటై యుండింది.

గ్రీకుల ఆలోచనా ధోరణిలో దేహము, దానిలో ఆత్మ చిక్కుకొనిపోయిన ఒక చోటై యుండింది. దేహము మృతిచెందినప్పుడు, ఆత్మ విడుదల చేయబడుతుంది. ఒక వ్యక్తి యొక్క అంతస్తత్వము వాని ఆత్మయై యుండెను. ఒకడు దేహము మరియు ఆత్మ గల మర్మసహితమైన మేళవింపై యున్నాడనేది బైబిలు సంబంధమైన బోధయై యున్నది. దేహమునకు వేలుపటి ఉనికిని యూదులు ఎన్నడును పరిగణలోనికి తీసికొనలేదు. రానైయున్న లోకములోని జీవము గూర్చి పౌలు మాటలాడినప్పుడు అది ఏదో ఒక అనుచితంగా నిర్వచింపబడిన ఆత్మ సంబంధమైన ఉనికి విధానము కాదు, కాని పునరుత్థానము చెందిన శరీరముతో కూడిన

జీవమై యుండెను (1 కొరింథీయులకు 15:42-58).

"ఇహలోక గుడారము" అనే మాటలు దేహము/ఆత్మ ద్విత్వమని పేతురు అంగీకరించాదనడానికి సూచన కావు. విశేషంగా, భౌతిక సంబంధమైన అతని జీవము అంతమౌతుందనే నిశ్చయతను ఆయన బిగ్గరగా చెప్పుచుండెను. ఆ సమయము వచ్చునంత వరకు, **జ్ఞాపకముంచుకొనవలెనని జ్ఞాపకము చేయుట ద్వారా వారిని రేపుట** ఆయన కర్తవ్యమై యుండిందని యెంచాడు. క్రైస్తవ కథను తన పాఠకులు ఎరిగియుండిరి; క్రైస్తవ విశ్వాసమును ఒప్పుకొనుటకు సంబంధించిన నైతిక అంతర్భావములు వారికి తెలిసియుండినవి. బెదిరింపులు తలెత్తినప్పుడు, అపొస్తలుడు సాంప్రదాయమును గుర్తుచేయుచుండెను. ప్రాచీన కథ వారిని రేపాలని, పునరుద్ధరింపబడిన విశ్వాసము మరియు అమితోత్సాహమునకు వారిని ప్రేరేపించాలని పేతురు ఆశించాడు. సాంప్రదాయమనగానే సంఘం గతంలోనికి వెనుకకు వెళ్లిపోతుందని కాదు. సంఘము అలసత్యం, లోలోపలి అభిప్రాయ భేదాల వలన ఏర్పడే విరోధాలు, లేదా విశ్వాస విషయంలో రాజీపడజేయు అబద్ధ బోధల బెదిరింపబడినప్పుడు దాని జ్వాలలను పున:ప్రజ్వలితం చేయడం యొక్క ప్రేరేపణయై యున్నది.

పత్రికయంతటి వివాదాత్మకమైన సందర్భం ప్రకారం పేతురు తన మందలింపుల నిచ్చుచున్నాడు. మొదటిదిగా, వారు నడవడికి మరియు నీతికి సంబంధించిన అత్యున్నతమైన నియమాలను అనుసరించు జీవితం జీవించవలెనని పేతురు తన పాఠకులను విన్నవించుకుంటున్నాడు. వారికి మొదటి నుంచి ఉపదేశింపబడిన బోధలను ఆయన వారికి జ్ఞాపకం చేస్తున్నాడు. ఆయన తన అపొస్తలత్వ అధికారమును నివేదిస్తున్నాడు. ఆ తరువాత, రెండవ అధ్యాయం మొదలయ్యేసరికి, ఆయన తన దృష్టిని అబద్ధ బోధకులపై కేంద్రీకరించాడు. అట్లయినను, ఇచ్చట సహితము ఆయన ఆలోచన అబద్ధ బోధకుల గూర్చినదే అయియుంటున్నది.

**వచనము 14.** పేతురుకు తన మరణమునకు సంబంధించిన ఖచ్చితమైన గడియ గుర్చి తెలిసియుండలేదు, కాని యోహాను 21:18, 19లో మనకు కనబడుతున్నట్లుగా అతడు ప్రభువుతో సలిపిన సంభాషణ ముగిసిన నాటి నుంచి, అపొస్తలుడు మరణమును ఒక సహచారిగా చేసుకొని దానితో కూడ జీవించాడు. ఆయన యేసు మాటలను గుర్తుచేసుకొనుట తన జీవితంలోని ఏ సమయానికైనా ముచితమై యున్నది.

పేతురు రెండవ పత్రిక గ్రంథకర్త పేతురే అనే అభిప్రాయమును కలుగజేయడానికి పైపైన ముసుగువేయు ప్రయత్నములో ఈ వచనము ఒక భాగమై యున్నదని, పేతురు రెండవ పత్రిక మారు పేరుతో ప్రచురితమయ్యిందని తర్కించేవారు అర్థం చేసుకుంఉన్నారు. ఇలా భావించుకున్న మీదట, ఈ పత్రిక పేతురు చేత అతని తరువాతి జీవితకాలంలో, అనగా ఆయన రోమా పట్టణంలో ఉండినప్పుడు, వ్రాయబడిందను రూపురేఖలను దానికి ఆపాధించవలెనని అసలైన గ్రంథకర్త ఆశించాడని అనుకొనడం తరువాతి మెట్టై యున్నది. పేతురు రెండవ పత్రికను అపొస్తలుడైన పేతురు వ్రాసియుండడని మనము అనుకున్నప్పుడు మాత్రమే మనము గ్రంథకర్త గూర్చి ప్రత్యేకంగా ఆలోచించడానికి ప్రయత్నిస్తూ అది రోమా సామ్రాజ్యంలోని ఒక మూలస్థానం నుంచి వ్రాయబడిందని భావించాల్సిన అవసరం ఏర్పడుతుంది. పత్రికలోనివే ఏ విషయమైనను అది రోమా పట్టణంలో ఉన్నప్పుడు వ్రాయబడిందని సూచించడం లేదు.

యోహాన 21వ అధ్యాయంలోని సంభాషణలో, పేతురు బంధింపబడి చెరసాలలో వేయబడుననే ధ్వనింపును యేసు వ్యక్తం చేసాడు. గ్రంథకర్త తనను తాను ఇతరుల ముందు పేతురుగా నివేదించుకొనవలెనని ఆశించిన ఎవరో ఒక తరువాతి శిష్యుడై యుండినట్లయితే, పేతురు బంధింపడుటకు సంబంధించిన ప్రవచనము గూర్చి ఏదో ఒక విషయాన్ని ఆయన తెలియజెప్పునని మనము ఆశిస్తాము. అది అదే సంభాషణలోని భాగమై యున్నది. ఇంకా, ప్రవచన నెరవేర్పుకు తగినట్లుగా పేతురును రోమా కాపలాదారుని అధీనంలో ఉంచడానికి ఇదొక సానుకూలమైన సదవకాశమై యుండేది. దానికి బదులుగా, గ్రంథకర్త చెరసాలలో ఉండెననుటకు ఎవ్విధమైన సూచనను పేతురు రెండవ పత్రిక ఇవ్వడం లేదు. ఈ పత్రిక గ్రంథకర్త పేతురు పేరుతో రచించుచుండిన ఎవరో ఒక తరువాతి శిష్యుడై యున్నట్లయితే, ఆయన యోహాను 21వ అధ్యాయంలోని సంభాషణను తానొక అపొస్తలుడని సాధికారంతో చెప్పుకొనగల ధైర్యము మరియు ఉత్సాహము లోపించిన విధానంలో సద్వినియోగం చేసుకున్నాడని చెప్పుకొనవచ్చు.

**నా గుడారమును త్వరగా విడిచిపెట్టవలసి వచ్చునని యెరిగి** అనే నిశ్చిత వక్కాణింపునకు ఆధారంగా యోహాను 21లోని యేసు మాటలు ఉంటున్నాయని అనడానికి సందేహంగా ఉన్నది. "విడిచిపెట్ట వలసియున్నది" అని అనువదింపబడిన మాటలో గల సూక్ష్మ భేదము గూర్చి చేయబడినవి చెప్పుకోదగినంత వాదోపవాదమున్నవి. *Tachinos* యొక్క ఉత్తమమైన అర్థం "త్వరగా" లేదా "ఆసన్నమైయున్న" అయియుండునని మనము భావించినప్పటికిని, ఆయన రోమా పట్టణముకు పయనించుటకు ఎంతో కాలమునకు మునుపే నిశ్చయముగా అపొస్తలుడు తన మరణము యొక్క సమీపత్వముతో జీవించాడు. ఏదియేమైనా, "ఆకస్మికముగా" అనేది ఈ పదము యొక్క మంచి అనువాదమై యుంటుందని చక్కగా వాదించవచ్చు.[5] ఇటువంటి విషయంలో, పదమునకును కాలమునకును మధ్య ప్రాముఖ్యత ఏదియు ఉండదు.

**వచనము 15.** తన పాఠకులు పూర్ణజాగ్రత్తగలవారై యుండవలెనని వారిని విన్నవించుకొనిన పిదప (1:5, 10), అపొస్తలుడు తన సొంత ప్రయాసములలో గల జాగ్రత్త గూర్చి వాగ్దానం చేసాడు. తనను గూర్చిన "మన ప్రభువైన యేసు క్రీస్తు" యొక్క ప్రవచనమును పేర్కొని, అతని మరణము తరువాత కూడ మీరు నిత్యము **వీటిని** జ్ఞాపకము చేసికొనునట్లు జాగ్రత్త చేయునని పేతురు ఒక ఆశను అభివ్యక్తం చేస్తున్నాడు. **నా మరణము తరువాత కూడ** అనే పదజాలము స్పష్టంగా అపొస్తలుని మరణమును గూర్చిన ఒక ప్రస్తావనయై యున్నది.[6] "వీటిని" అనే ప్రస్తావన మొత్తానికి ఆశించినంత స్పష్టంగా లేదు. అది ఆయన ప్రస్తుత పత్రికలో చర్చించిన విషయాలను సూచింపవచ్చు. బహుశా శిష్యులను వంచించడానికి ప్రయత్నించుచుండిన అబద్ధ బోధకుల గూర్చి మరింత విపులమైన ఖండనను తన పాఠకులకు భవిష్యత్తులో పంపించాలని పేతురు ఉద్దేశించి యుండును. ఏదియేమైనా, అనువాదకులు ఆయన మాటలను శతాబ్దముల తరబడి మరో విధంగా అర్థంచేసుకున్నారు.

పొంచియుండిన అతని మరణము గూర్చి "ప్రభువైన యేసు క్రీస్తు" అతనితో మాటలాడిన విషయాలను అపొస్తలుడు ఇంతకు మునపే పేర్కొన్నాడు. "వీటిని" అనే పదము యేసు క్రీస్తును గూర్చిన విషయాలను సూచించుచుండిన ఒక సర్వసాధారణమైన ప్రస్తావనయై యుండవచ్చు. బహుశా యేసు కథను వారి కొరకు రచించడానికి తాను తగు

జాగ్రత్తపరుడై యుంటాడని పేతురు వాగ్దానం చేసియుండవచ్చు. యేసు ఇహలోకంలో చేసిన పరిచర్య గూర్చిన వివరాలన్నింటిని వ్రాయాలని పేతురు ఉద్దేశించి యుండెనా? అయితే బైబిలులో మాత్రం "పేతురు వ్రాసిన సువార్త" అనేది ఏదీ లేదు, కాని సువార్తలలో ఒకటి వ్రాయబడిన సందర్భములో పేతురు ప్రయోజనకరమైన సాధనమై యుండెనని అనుకొనడానికి సహేతుకమైన ఆధారాలున్నాయి.

సంఘ చరిత్రకారుడు యూసిబియస్, నాలుగవ సతాబ్దము యొక్క తొలి సగ భాగంలో, అతని కాలము వరకు అందరికి తెలియునట్లు క్రైస్తవ ప్రపంచంలో సంభవించిన విషయాల గూర్చి నివేదికను తయారుచేసాడు. ఆయనకు తన కంటె ముందు కాలంలో జీవించిన క్రైస్తవులు రచించిన అనేక దస్తావేజులు అందుబాటులో ఉండినవి, అప్పటి నుంచి అవి ఏనాడో పాడైపోయాయి. యూసిబియస్‌కు అందుబాటులో ఉండిన దస్తావేజుల్లో, పాశ్చాత్య ఆసియా మైనరుకు చెందిన పాపియాస్ అనే ఒక సంఘ నాయకుని ఆత్మకథా జ్ఞాపకాలతో నిండిన వృత్తాంతములుండినవి. పేతురు మరణించిన కొలది కాలంలోనే పాపియాస్ జన్మించాడని అనుకోడనికి కారణాలున్నాయి. యూసిబియస్ ప్రకారం, పాపియాస్ ఈ క్రింది విధంగా రచించాడు.

> మార్కు, పేతురునకు అర్థవివరణలు చెప్పువాడయ్యాడు గనుక అతనికి జ్ఞాపకముండిన సమస్తమును, ప్రభువు చెప్పిన సంగతులను లేదా చేసిన కార్యములన్నిటిని కచ్చితంగా రచించాడు, నిజముగా చెప్పుకుంటే, సరైన వరుసక్రమంలో కాదు. ... ఒక విషయాన్ని మాత్రం బహు సావధానంతో పాటించాడు, అతడు వినిన విషయాల్లో దేనినైనను విడిచిపెట్టలేదు మరియు వాటి గూర్చి ఎటువంటి అబద్ధ వాంగ్మూలములను వ్రాయలేదు.[7]

ఇదే విధమైన సాక్ష్యము ఇతర ప్రాచీన గ్రంథకర్తల నుంచి కూడ తెలియజప్పబడుతుంది. యూసిబియస్ తానే ఇలా రచించాడు,

> (వారు మార్కును, ఇప్పటికీ అతని సువార్త ఉన్న వానిని, అతడు పేతురు అనుచరుడై యుండెనని తెలిసికొని, నోటి మాటల్లో ఉపదేశింపబడిన బోధ గూర్చి వారికి వ్రాతమూలకమైన ఒక వాంగ్మూలమును ఇమ్మని మనస్పూర్తితో మనవి చేసారు, సరికాదా అతనిని ఎలాగైనాసరే ఒప్పించునంత వరకు కూడ వారు ఆపుజేయలేదు, అందువలననే అతడు లేఖనములలో గల 'మార్కు వ్రాసిన సువార్త' అనే పుస్తకమునకు మూలాధారమయ్యాడు.[8]

రెండవ శతాబ్దములోని తొలి రోజుల వరకు వెళ్లినను, అతడు "మృతిపొందిన" తరువాత కూడ "వీటిని" వారికి అందుబాటులో ఉంచడం ద్వారా పేతురు తన పాఠకులకిచ్చిన వాగ్దానమును నెరవేర్చాడనేది, అందుబాటులో నున్న అత్యంత ఆదికాల చారిత్రాత్మక రికార్డులై యున్నవి. మార్కు వ్రాసిన సువార్త అతని వాగ్దాన నెరవేర్పై యున్నట్లు అగుపిస్తుంది.

### "ఆయన మహాత్మ్యమును కన్నులార చూచిన సాక్షులు" (1:16-18)

**[16]ఏలయనగా చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించి మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క శక్తిని ఆయన రాకడను మేము మీకు తెలుపలేదు గాని, [17]ఆయన మహాత్మ్యమును మేము కన్నులార చూచినవారమై తెలిపితిమి. ఈయన నా ప్రియకుమారుడు**

**ఈయనయందు నేను ఆనందించుచున్నాను. అను శబ్దము మహాదివ్యమహిమనుండి ఆయనయొద్దకు వచ్చి నప్పుడు, తండ్రియైన దేవునివలన ఘనతయు మహిమయు ఆయన పొందగా, [18]మేము ఆ పరిశుద్ధ పర్వతముమీద ఆయనతోకూడ అండినవారమై, ఆ శబ్దము ఆకాశము నుండి రాగా వింటిమి.**

ఇచ్చట తన పత్రికలో, అతనికి వ్యతిరేకముగా, లేదా బహుశా అతడు యేసు యొక్క ఇహలోక పరిచర్యలో ఆయనతో కూడ ఉండిన ఇతరుల మీద సూటిగా మోపబడిన ఏదో ఒక నింద విషయంలో తన ప్రతిస్పందనను పేతురు తెలియజేస్తున్నట్టు అగుపిస్తున్నది. తన సొంత అధికారమునకు బలమైన ఆధారము లభించునట్లు పేతురు యేసును గూర్చి కథలు అల్లుచుండెనని అబద్ధ బోధకులు పేతురును నిందించినట్టు అగుపిస్తుంది. అయితే పేతురు దీనిని ఖండించాడు. తన భిఇప్రాయమును నొక్కివక్కాణించుటకు, అతడు గమనార్హమైన ఒక సంఘటన గూర్చిన తన సాక్ష్యమును ఆద్యంతంగా అప్పజెప్పుచున్నాడు. ఆ సంఘటన ఇతరమైన సంఘటన మరేదియు నిర్ధరించనంతగా ప్రభువు యొక్క దేవత్వమును నిర్ధరిస్తున్నదై యుండింది.

**వచనము 16.** అతడు మరియు అతనితో కూడ ఉండిన అపొస్తలత్వ సాక్షులు **చమత్కారముగా కల్పించిన కథలను** అనుసరించారనే విషయాన్ని అపొస్తలుడు కాదంటున్నాడు. యేసు పరిచర్యలో చోటుచేసుకున్న అసాధారణమైన సంఘటనల గూర్చి పేతురు మరియు ఇతరులు శ్రోతలకు తెలియజెప్పినప్పుడు. ఇవన్నీ ఎన్నో "కథలు" లేదా "కల్పిత గాథలు" (*muthos*) అంటూ కొందరు వాటిని కొట్టిపారేసారు. తాత్విక దృక్పథములు మరియు ఆదర్శప్రాయమైన నైతిక నియమములను తెలియజెప్పడానికి అనేక మతములు కల్పిత గాథలపై, మానవులతో కూడ అసాధారణమైన విధానాల్లో అంతర్లీనమగు దేవుళ్లు, దేవతల గూర్చిన అనంతకాల కథలపై ఆధారపడుచుండును. మానవ సందిగ్ధవస్థలను, ఆశయములను, భయములను, మరియు నిరీక్షణలను వ్యక్తంచేయడానికి కల్పిత గాథలు సార్థకమైన సాధనములుగా పనిచేస్తుంటాయి. గ్రీకు మతము కల్పిత గాథలతో ముంచెత్తబడి యుండింది, వాటిలో చాలా వరకు ఎన్నో శతాబ్దాలనాటివై యుండినవి. బైబిలు సంబంధమైన సంఘటనలను – ముఖ్యంగా అద్భుత కార్యములకు సాక్ష్యముగా నిలిచియుండు వాటిని – అన్యమతారాధికుల సమాజములలో ప్రబలియుండిన దేవతల గూర్చిన కల్పిత గాథలతో వర్గీకరించడానికి ప్రాచీన ప్రజలుండిరి, నేడు ఆధునిక ప్రజలున్నారు. తానునుభవించిన సంఘటనలు ప్రజాదరణ పొందిన కల్పిత గాథల వర్గమునకు చెందినవనే విషయాన్ని పేతురు ఖండిస్తున్నాడు.

క్రైస్తవ విశ్వాసము, అది సాధికారంతో ప్రకటించు సత్యమును వాస్తవమైన సమయంలో సంభవించిన సంఘటనలపై ఆధారం చేసుకుటుంది. బైబిలు సంబంధమైన సాక్షుల చారిత్రాత్మక సాక్ష్యమును కాదనడం, క్రైస్తవ సందేశాధారమును బలహీనపరచడమవుతుంది. **మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క శక్తిని ఆయన రాకడను మేము మీకు తెలిపితిమని** పేతురు ఘోషిస్తున్నాడు. అపొస్తలులు "చమత్కారముగా కల్పించిన కథలను" అనుసరించలేదు. క్రైస్తవులు విషయంలో, చరిత్ర, విశ్వాసము నుంచి వేరొక వర్గములో ఉంచబడజాలదు. విశ్వాసము మరియు చరిత్ర ఒకదానితో మరొకటి పెనవేసుకొని ఉంటాయి. యేసు "శక్తి"

ఆయన తన పరిచర్య ప్రారంభించిన తొలి రోజు నుంచి కూడ స్పష్టమైనదై యుండింది. ఆయన మానవుల మధ్య, ఆయన సృష్టించిన వారి మధ్య నివసిస్తూనే, స్వస్థపరచబడజాలని రోగులను యేసు అద్భుతకరమైన విధానంలో స్వస్థపర్చాడు. ఆయన తుఫానును మరియు సముద్రమును నిమ్మళింపజేసినప్పుడు, అనుకున్న రీతిగానే ఆయన శిష్యులు, "ఈయన ఎవరో, గాలియు సముద్రమును ఈయనకు లోబడుచున్నవని యొకనితో ఒకడు చెప్పుకొనిరి" (మార్కు 4:41). గతించిన శతాబ్దాలలో అనేక మంది ఉపదేశకులు నానావిధమైన మరియు పరస్పరం విరుద్ధమైన సందేశాలతో గతించిపోయారు. వారి బోధకుడు ఇతరులతో పోల్చబడనివాడై యున్నాడనే విషయాన్ని యేసు అనుచరులు ఎరిగియున్నారు. ఆయన సత్యమను ఉత్తరీయమును ధరించాడు. ఇతర విషయాల్లో, యేసు నిజమైనవాడని వారు ఎరుగుదురు, ఎందుకనగా ఆయన "శక్తితో" అరుదెంచాడు. ఆయన "శక్తితో" అరుదెంచాడని వారెరుగుదురు ఎందుకనగా **ఆయన మహాత్మ్యమును కన్నులార చూచినవారు** అపరిమితముగా కీర్తిప్రదమైనవారై యున్నారు.

పేతురు తెలియజెప్పుచున్న "మన ప్రభువు రాకడ" గూర్చిన సామ్యము యేసు యొక్క తొలి రాకడను సూచిస్తుందని కొందరు తర్కిస్తుంటారు; అది ఆయన రెండవ రాకడకు సంబంధించిందని ఇతరులు చెప్తుంటారు. ఏదియేమైనా, యేసు మరలా రానైయున్నాడనే విషయాన్ని పేతురు ఘర్షణపడిన అబద్ధ ప్రవక్తలు అంగీకరించలేదు (3:3–10); ఆయన శరీరధారియై మొదటిసారి వచ్చిన విషయం గూర్చి ఎటువంటి ప్రశ్నలు ఎదురుపడలేదని అర్థమవుతుంది. యేసు రూపాంతరము చెందిన సమయంలో పేతురు అనుభవించిన సంఘటన "మన ప్రభువు యొక్క శక్తిని మరియు ఆయన రాకడను" రూఢిపర్చింది. క్రీస్తు యొక్క రెండవ రాకడకు సంబంధించిన సమయము మరియు దాని స్వభావము పేతురు రెండవ పత్రికలో సమస్యగా మారిన అంశమై యున్నది, ఆయన మొదటి రాకడ కాదు.

ప్రభువు తిరిగి వచ్చుట గూర్చి ఆయన తెలియజెప్పిన సామాన్య ప్రకటన చాలునని చెప్పడానికి పేతురు సంకోచించలేదు. ఆయన తిరిగి వచ్చునని వాగ్దానము చేసియున్నట్లయితే, ఆయన తిరిగి వస్తాడనే అభయం క్రైస్తవులకు ఇయ్యబడవచ్చు. ప్రభువు తిరిగి వచ్చు సమయము గూర్చి ఆయన విరోధులు ఉజ్జాయింపు అభిప్రాయాన్ని ఏర్పరుచుకొని యుండవచ్చు, లేదా ఆయన ఆత్మసంబంధమైన, అక్షరార్థముకాని ఏదో ఒక రూపంలో ఇదివరకే వచ్చియుండవచ్చునని వారు ఘోషించియుండవచ్చు. పేతురు యేసు శక్తిని "ఆ పరిశుద్ధ పర్వతము" మీద చూసాడు (1:18). అతడు అచ్చోట చూచిన రూపాంతరము యేసు తిరిగి వచ్చుననుటకు సరిపడునంతటి నిదర్శనమై యుండింది. అట్లయినను ఆయన రాకడ భవిష్యత్తులో సంభవింపనై యుండింది.

పేతురు మనస్సులో ఉండిన విషయం యేసు యొక్క రాకడ అని నమ్మడానికి అదనపు హేతువు కూడ ఉన్నది. పేతురు మాటలు యేసు యొక్క గలిలయ మరియు యూదయ ప్రాంతములందలి మొదటి ప్రత్యక్షతను సూచిస్తున్నట్లయితే, యేసు మానవుడుగా శరీరధారియై వచ్చుట గూర్చిన సందర్భములో "రాకడ" (*parousia*, "coming") అనే మాట ప్రయోగింపబడిన స్థల క్రొత్త నిబంధనలో ఇదొక్కటే. "మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క రాకడ" అని పేతురు పేర్కొనినప్పుడు ఆయన తన దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లించుచుండెననుటలో సందేహం లేదు.

దేవుని కుమారుడు మానవుల మధ్య సంచరించిన సమయములు, సందర్భముల వైపు వెనుదిరిగి చూచుటకు పేతురు “శక్తి” అనే పదమును ప్రయోగిస్తున్నాడు. ఆ తరువాత మున్ముందు సంభవింపనై యుండిన సంఘటన వైపు తన దృష్టి మళ్లించాడు. అపొస్తలులు యేసు “శక్తి”ని ప్రజలకు ఎంతగా ఎరుకచేసారో, ఆయన “రాకడ” గూర్చి కూడ అంతగా ఎరుకచేసారు. యేసు గత కాలములో జీవించిన చారిత్రాత్మక పురుషుడుగా జ్ఞాపకముంచుకొనదగు వ్యక్తిని మించినవాడై యున్నాడు. ఆయన మరలా “రానైయున్న సజీవుడైన ప్రభువై కూడా ఉన్నాడు.

తన మొదటి పత్రికలో, అపొస్తలుడు ప్రభువు యొక్క “ప్రత్యక్షత” (*apokalupsis*; 1 పేతురు 1:7, 13; 4:13) గూర్చి మాటలాడాడు, కాని రెండవ పత్రికలో అతడు “రాకడ”ను (*parousia*; 2 పేతురు 1:16; 3:4, 12) ఎక్కువగా ఇష్టపడ్డాడు. *Parousia* కొన్ని పార్యాయములు ఒకరి ఉనికి లేదా ఒకరు రావడము గూర్చిన సర్వసాధారణమైన అవగాహనతో ప్రయోగింపబడింది; కాని శిష్యులు సువార్త ప్రకటించుచుండిన కొలది, ప్రభువు “రాకడ”కు, ఆయన వచ్చినప్పుడు లోకమునకు తీర్పు తీర్చు యుగసమాప్తికి అదొక సాంకేతికపరమైన పదమయ్యింది. పేతురు వలెనే, పౌలు కూడ “ప్రత్యేక్షత” మరియు “రాకడ” అనే ఈ రెండు పదములను ఆదాన ప్రదానమైన పదములుగా ప్రయోగించాడు.

అన్యమతారాధికుల ప్రపంచంలో సర్వసామాన్యమైనవై యుండిన కల్పిత గాథల వెనుక, వినోదమునకు సంబంధించిన విలువ మరియు మనుష్యుల వ్యవహారాల గూర్చి వారు చేసిన సామాజిక లేదా మానసిక వ్యాఖ్యానమును మించింది మరొకటి లేదు. అవి చరిత్రలో సంభవించిన యాథార్థమైన సంధటనలకు సంబంధించినవి కావు. దీనికి తారతమ్యముగా, పేతురు సందేశం, ప్రభువు యొక్క “శక్తి మరియు రాకడను” గూర్చినదై యుండింది. తన యుగంలో జీవించిన మనిషికి, ఆయన మాటలు మరియు క్రియలు ఆయన “శక్తిని” ప్రదర్శించిన వానికి పేతురు సాక్షిగా నిలిచాడు. పాలస్తీనాలో జీవించిన అదే యేసు భూమియు దాని మీ నున్న సమస్తమును లయమైపోవు యుగ సమాప్తమందలి తీర్పు సమయంలో ప్రత్యక్షంకానై యున్నాడు (3:10, 12).

“చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించుటకు” బదులుగా, ఆయన మరియు ఇతరులు “ఆయన (యేసు) మహాత్మ్యమును కళ్లారా చూచినవారై యున్నారని” పేతురు ప్రకటించాడు. “కళ్లారా చూచినవారు” అని అనువదింపబడిన పదము (*epoptēs*), క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే ప్రయోగింపబడింది; కాని ఇదే అపొస్తలుడు ఈ పదము యొక్క క్రియా రూపము *epopteuō*ను రెండు పర్యాయములు ప్రయోగించాడు (1 పేతురు 2:12; 3:2). ఈ పదము క్రొత్త నిబంధనలో మరెచ్చోటను అగుపించదు.

పేతురు తన పాఠకులకు ఏదో ఒక పదంతిని తెలియజెప్పలేదు. అబద్ధ బోధకులు ప్రభువు గూర్చి చెప్పబడిన విషయాల సందర్భంలో వారి అభిప్రాయమును అభివ్యక్తము చేయుచుండిరి, కాని పేతురైతే ప్రభువుతో కూడ ఉండెను. అపొస్తలుడు 1:15లో గల “నేను” అనే సర్వనామమును విడిచిపెట్టి 1:16లో గల “మేము” వైపు మళ్లుచున్నాడు. పేతురు ఒక ప్రత్యక్ష సాక్షియై యుండెను, కాని అతడొక్కడు మాత్రమే కాదు. పేతురు సాక్ష్యము ఇతరుల చేత ధృవీకరింపబడింది. విషయమును నివేదించిన మీదట, అపొస్తలుడు తన సావధానమును ఆయన కళ్లారా చూచిన ఒక ప్రత్యేకమైన, ఒక అసాధారణమైన, సంఘటన

వైపు మళ్లించాడు.

**వచనము 17.** సమదృక్పథ సువార్తలలో, యేసు రూపాంతరము, యేసు ఎవరై యుండెనని శిష్యులు అర్థంచేసికొనిన విషయాన్ని పూర్తిగా మార్చివేసిన సందర్భమయ్యింది. మూడు సువార్తలలోను (మత్తయి 17:1-8; మార్కు 9:2-8; లూకా 9:28-36) ఈ సంఘటనకు ముందు యేసు తన శిష్యులతో ఫిలిప్పుదైన కైసరయలో సంభాషించిన సందర్భం కలదు (మత్తయి 16:13-20; మార్కు 8:27-30; లూకా 9:18-22). యేసు, "నేను ఎవడనని జనులు చెప్పుకొనుచున్నారు?" అని తన శిష్యులనడిగాడు. సమాధానంగా నానావిధ అభిప్రాయములు వెల్లడింపబడినవి, ఆ తరువాత కీలకమైన ప్రశ్న ఎదురయ్యింది, "మీరైతే నేను ఎవడని చెప్పుచున్నారు?" ఈ ప్రశ్న విన్న శిష్యులు సరైన సమాధానం చెప్పలేక సతమతమై యుంటారు. యేసు ఒక ప్రవక్తయై యుండెనా? ఆయన మెస్సీయయై యుండెనా? ఈ రెండు ప్రశ్నలకు కూడ "ఔను" అనేదే సమాధానమైనట్లయితే, ఆయన దైవికమైనవాడు, దేవుని కుమారుడై యుండెనని శిష్యులు గ్రహించడం ఎంతో దూరాభారమైన విషయమై యుండింది.

ఇదంతా జరిగిన తరువాత యేసు ఎత్తైన కొండ మీదికి ముగ్గురు శిష్యులతో, అనగా పేతురు, యాకోబు, మరియు యోహానును వెంటబెట్టుకొని వెళ్లాడు. అచ్చట ఆయన రూపాంతరము పొందుట ఈ ముగ్గురు శిష్యులు కళ్లారా చూసారు. ఆయనతో కూడ మోషే మరియు ఏలీయా ఉండుట వీరు చూసారు. అన్నిటిని మించి దేవుడు యేసు గూర్చి పలికిన సాక్ష్యమును వారు విన్నది ఇచ్చటే. సంభవించిన విషయాలన్నిటిలోకెల్లా, దేవుడు యేసు గూర్చి పలికిన సాక్ష్యము అతనిని అతిగా బలవంతము చేయుచుండింది. ఇంత జరిగిననూ, ఆ కొండ మీద ఉన్నంతసేపు, పేతురు గాని కడమ అపొస్తలులుగాని వారు కళ్లారా చూచిన ఈ సంఘటన యొక్క ప్రాముఖ్యతను అర్థంచేసికొనలేదు. ఇప్పుడు, సంఘటనలు సంభవించిన అనేక సంవత్సరముల తరువాత, పేతురు వాటిని చక్కగా అర్థంచేసుకుంటున్నాడు.

**తండ్రియైన దేవుని వలన ఘనతయు మహిమయు ఆయన పొందెనని** పేతురు చెప్పుచున్నాడు. యేసు తన సొంత కుమారుడై యున్నాడని దేవుడు ఆ కొండపై సాధికారపూర్వకంగా ప్రకటించాడు. దేవుడు యేసును ఘనపర్చాడు. ఇంకా, యేసు తన శిష్యుల సమక్షంలో రూపాంతరము పొందాడు. "ఆయన ముఖ రూపము మారెను, ఆయన వస్త్రములు తెల్లనివై ధగధగ మెరిసెను" (లూకా 9:29). వారు ఆయన మహిమను ఇంతకు మునుపెన్నడును గాంచని విధంగా ఇప్పుడు చూసారు. "వారు మేలుకొనినప్పుడు, ఆయన మహిమను చూచిరి" అని లూకా రచించాడు (లూకా 9:32). బైబిలులోని వెలుగు మరియు ప్రకాశమానము తరచుగా దేవుని సన్నిధానముతో సంబంధంగలవై ఉన్నాయి. మండుచుండిన పొదలో మోషే దేవుని సన్నిధిని కళ్లారా చూసాడు (నిర్గమకాండము 3:3-6). కొర్నేలీకి ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన దూత అగుపించాడు (అపొస్తలుల కార్యములు 10:30). "జనములు నీ వెలుగునకు వచ్చెదరు, రాజులు నీ ఉదయకాంతికి వచ్చెదరు" అని ప్రవక్తయైన యెషయా రాస్తున్నాడు (యెషయా 60:3). ఈ మహిమ యొక్క ప్రకాశమానమునే పేతురు మరియు అతనితో కూడ నుండిన సహచరులు ఆ కొండ మీద తమ కళ్లారా చూసారు.

అపొస్తలుడు దేవునిని **మహా దివ్య మహిమగా** కూడ గుర్తిస్తున్నాడు. కొండ మీద

ఉన్నప్పుడు దేవుడు మాటలాడాడని సువార్తలలో ఏ ఒక్క సువార్తీకుడైనను సుస్పష్టంగా చెప్పకపోవడమనేది ఆసక్తికరమైన విషయంగా మిగిలిపోయింది. ముగ్గురు సువార్తీకులు కూడ మేఘములో నుంచి ఒక శబ్దము పుట్టెనని చెప్పుతున్నారు. సహజంగానే, యేసు తన కుమారుడై యున్నాడని సాధికారంతో తెలియజెప్పే స్వరం దేవుని స్వరం తప్ప మరొకటై యుండజాలదు. ఎన్నో యేళ్లు గడిచిన తరువాత వ్రాయుచుండినప్పటికిని, దేవుని మహాత్మ్యము అతని మీదను ఇతరుల మీదము చూపిన ప్రభావమును పేతురు గుర్తుకు చెచ్చుకొనగలిగాడు. వారి స్నేహితుడును బోధకుడునైనవాడు దేవుని కుమారుడుగాక మరెవరో కాడని "తండ్రియైన దేవుడు," "మహా దివ్యమహిమ," వారిని ఒప్పించాయి.

**ఈయన నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేను ఆనందించుచున్నాను** అంటూ కొండ మీది "మహా దివ్య మహిమ" ఘోషించింది. ఈ మాటలు మత్తయి వ్రాసిన సువార్తలో గల మాటలకు దగ్గరగా ఉన్నాయి, కాని ఖచ్చితంగా ఇతర ఏ సువార్తలోనైనను కనబడు అవే మాటలు కావు.[9] ఏదియేమైనా, సువార్తీకులందరు గ్రంథస్థం చేయుచున్న ధృవీకరణములో కొంచెం తేడా ఉన్నది. సమదృక్పథ సువార్తలు మూడు కూడ "ఈయన మాట వినుడి!" అనే విధివాచకమును చేర్చుతున్నాయి. అయితే ఈ మాటలను పేతురు ఎందుకు గ్రంథస్థం చేయలేదో, నిశ్చయంగా తెలియడం లేదు. బహుశా ఆ కొండ మీద దేవుడు పలికిన చారిత్రాత్మకమైన సాక్ష్యమును ధృవీకరించాలనేదే అపొస్తలుని ఆందోళనయై యుండవచ్చు. ఇచ్చట యేసును దేవుని కుమారుడుగా గుర్తించుట చర్చనీయాంశమై యుండింది, యేసు అధికారము కాదు.

**వచనము 18.** అతడు "చమత్కారముగా కల్పించిన కథలను" అనుసరించుట గూర్చిన నిందలకు ప్రతిస్పందనగా, పేతురు మూడు యోచనలను మనముందుంచుతున్నాడు: (1) ఆ కొండ మీద ఉండింది అతడు ఒక్కడే కాదు. ఈ పేరాగ్రాఫ్ యందంతటను పేతురు "మేము" అనే సర్వనామమునే ప్రయోగిస్తున్నాడు. అతడు, యాకోబు, మరియు యోహాను కొండ మీద ఉండిరి. (2) గాబరా పెట్టుచూ ఊహాలోకంలోనికి వెళ్లిపోవుచుండిన అబద్ధ బోధకుల వలె గాక, పేతురు స్వయంగా ప్రభువుతో కూడ కొండ మీద ఉండినాడు. (3) సంభవించిన సంఘటనను పేతురు తన కళ్లారా చూడటం మాత్రమేగాక, పైనుండి వచ్చిన స్వరమును సహితం విన్నాడు.

సంఘటనలు **పరిశుద్ధ పర్వతము మీద** సంభవించాయని పేతురు చెప్పడం ఆసక్తికరంగా ఉన్నది. ఆ పర్వతము ఎట్టి అవగాహన ప్రకారం "పరిశుద్ధమైనదై" యుండింది? ఏదైన ఒక వస్తువు దేవుని కొరకు ఏదో ఒక విధంగా ప్రత్యేకింపబడినప్పుడు అది పరిశుద్ధమైనదవుతుంది. దేవుడు మరియు ఆయనకే ప్రత్యేకంగా సంబంధించినవి పరిశుద్ధమైనవని చెప్పడం ఒక వస్తువు పరిశుద్ధమైందని వర్ణించడానికి మరొక మార్గమై యున్నది. రూపాంతర సంఘటనలు సంభవింపక మునుపే ఈ పర్వతము పరిశుద్ధమైనదై యుండిందా, లేక రూపాంతర సమయంలో అది పరిశుద్ధమైనదయ్యిందా? "పరిశుద్ధమైన" అనే విశేషణం కట్టడములకు లేదా భౌగోళిక అస్తిత్వములకు బైబిలులో ఆపాదించబడటం అసాధారణమైన విషయమేమీ కాదని మనము గమనించవచ్చు. సర్వసాధారణంగా దేవాలయ పర్వతము, "పరిశుద్ద పర్వతమని" పిలువబడింది, గనుక దాని మీద నిర్మింపబడిన నిర్మాణము ఒక "పరిశుద్ధ ఆలయమై" యుండింది. దేవుడు ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యముగా

ఇచ్చిన దేశం "ప్రతిష్ఠితమైన దేశమై" యుండింది (జెకర్యా 2:12).

యేసు ఇశ్రాయేలులోని ఏ పర్వతముపై రూపాంతరం పొందాడో ఆత్మస్థైర్యంతో చెప్పడానికి ఏ ఒక్క సువార్తయైనను చాలినన్ని వివరములు ఇవ్వడం లేదు. అది హెర్మోను పర్వతము యొక్క ఆ యా శిఖరములని కొందరు తర్కిస్తుంటారు; ఇతరులు తాబోరు పర్వతమును ఎంపికచేసుకుంటారు. అది ఏపర్వతమైనా, యేసు రూపాంతరం పొందిన పర్వతమే దానిపై సంభవించిన సంఘటనల మూలాన ఏదో ఒక విధంగా ఎప్పటికీ పరిశుద్ధపరచబడిందని పేతురు భావిస్తున్నాడనేది మాత్రం సంభావ్యం కాదు. పరిశుద్ధమయ్యింది సంభవించిన సంఘటనయే, కాని ఘంభవించిన స్థలం కాదు.

### లేఖనముల అధికారము మరియు ప్రేరేపణ (1:19–21)

**19మరియు ఇంతకంటె స్థిరమైన ప్రవచనవాక్యము మనకున్నది. తెల్లవారి వేకువచుక్క మీ హృదయములలో ఉదయించువరకు ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది; దాని యందు మీరు లక్ష్యముంచినయెడల మీకు మేలు. 20ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. 21ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి.**

పేతురు ఆలోచన యేసు యొక్క దేవత్వము గూర్చిన సాక్ష్యము విషయంలో విలక్షణమైనదై యుండిన నిర్దిష్టమైన ఒక సంఘటన నుంచి, లేఖనముల స్వభావము గూర్చిన సాధారణ వ్యాఖ్యాముల వైపు మళ్లింది. ఈ ప్రక్రియలో, ఆయన దాని సొంత సందేశము యొక్క స్వభావము గూర్చి బైబిలంతటిలో గల అతి స్పష్టమైన ప్రకటనలలో ఒకటి చేసాడు. ప్రపంచంలో గల గ్రంథాలలోకెల్లా బైబిలే దేవుని సందేశంగా, సాటిలేని గ్రంథంగా నిలిచియుంటున్నదని క్రైస్తవులు నమ్ముదురు. దేవుని అధికారము మరియు సన్నిధి దాని పుటల్లో ఉన్నాయని, మతము మరియు నీతికి సంబంధించిన సమస్త విషయాల్లో మార్గనిర్దేశనము నివ్వడానికి అది చాలినదై యున్నదని దాని ధృవీకరింస్తారు. అవిశ్వాసియైనవాడు క్రైస్తవులకున్న ఇట్టి నమ్మకమునకుగల హేతువులను స్వాధికారంతో అపేక్షించుచుండను. బైబిలు దేవుడిచ్చినదై యున్నదని అది సెలవిస్తుంది గనుకనే అది దేవుని నుంచి లభించిన గ్రంథమనే తర్కము, క్రైస్తవేతరుల ముందర దాని ప్రామాణికత్వమును మరియు అధికారమును వ్యవస్థాపించడానికి సరిపోదు, అట్లయినను, బైబిలు దాని గూర్చి అదే తెలియజెప్పుతున్న విషయాలు కీలకమైన తొలి విషయమై యున్నది.

**వచనము 19.** ఆంగ్ల అనువాదములు ఈ వచనము యొక్క గ్రీకును అర్థంచేసికోడానికి రెండు విధానములను ప్రతిధ్వనిస్తున్నాయి: (1) పర్వతము మీద కుమారుని విషయమై దేవుడు పలికిన సాక్ష్యము (దానిని) **ఎక్కువ స్థిరపరచింది** గనుక పేతురు పాఠకులు **ప్రవచన వాక్యములో** యింకా ఎక్కువ నమ్మకమును ఉంచవచ్చు అనేది దాని భావమై యుండవచ్చు. పేతురు భావము ఇదే అని NASB అంగీకరిస్తుంది. (2) ప్రత్యామ్నాయంగా, "ప్రవచన

వాక్యము" – పేతురు కొండ మీద సంభవించిన సంఘటన గూర్చి నివేధించుచున్న దాని కంటె, ఇదే క్రీస్తును గూర్చి ఎక్కువ ఖచ్చితమైన సాక్ష్యమై యున్నదని తన పాఠకులలో కొందరు ఎంచియుందురు – యేసు దేవుని కుమారుడై యున్నాడని ప్రకటించిందని చెప్పవలెనని అపొస్తలుడు ఉద్దేశించి యుండవచ్చు. దీనిని KJV ఇలా అనువదిస్తుంది, "మరియ ఇంత కంటె స్థిరమైన ప్రవచన వాక్యము మనకున్నది."[10] పేతురు భావము ఇదే అయియున్నట్లయితే, అపొస్తలత్వ సాక్ష్యమును పాఠకులు యింకా ఎక్కువగా నమ్మవలసి యుంటుందని "ఇంత కంటె స్థిరమైన ప్రవచన వాక్యము" ఆశిస్తుంది.

ఈ రెండు విధాలైన అర్థవివరణలు సాధ్యమే. ఏదియేమైనా, "చమత్కారముగా కల్పించిన కథలు" అల్లుచుండెనని పేతురును నిందిస్తూ అబద్ధ బోధకులు అపొస్తలునిపై దాడిచేయుచుండరి గనుక (1:16), అతడు తన పాఠకులకు ఇచ్చిన సాక్ష్యమును లేఖనములు సమర్థిస్తున్నాయని బహుశా పేతురు నొక్కివక్కాణించుచుండవచ్చు. అత్యధిక అనువాదములు మరియు వ్యాఖ్యానములు NASBతో ఏకాభిప్రాయములవై యున్నప్పటికిని, KJV అనువాదము బహుశా సరైనదై యుండవచ్చు. క్రీస్తు విషయమై ఆ పర్వతము మీద దేవుడిచ్చిన సాక్ష్యము గూర్చి పేతురు నివేదిస్తున్న సత్యమును నమ్మడానికి ఉన్ముఖత చూపనివారికి, యేసు దేవుని కుమారుడై యున్నాడని ఎక్కువ స్థిరమైన "ప్రవచన వాక్యము" స్పష్టంచేస్తుంది.

ఒకరు ఈ పదజాలమును ఏ విధంగా అర్థంచేసుకున్నా, క్రైస్తవులు "ప్రవచన వాక్యమునందు" **లక్ష్యముంచుటకు** చాలినంత హేతువున్నది. "ప్రవచన వాక్యము" అనే పదజాలమును ప్రయోగిస్తున్న సందర్భంలో అది కేవలము ప్రవచనాత్మకమైన సాహిత్యమునుగాత, పాత నిబంధన యంతటిని సూచిస్తుందని పేతురు భావిస్తున్నాడు. బాప్తిస్మమిచ్చు యోహాను సువార్త ప్రకటించడానికి మొదలుపెట్టిన కాలము నుంచి కూడ, యేసు జీవితము మరియు మరణము, ఆయన పదేశములు మరియు అద్భుతకార్యములు, పాత నిబంధన ప్రవచనముల నెరవేర్పై యుండినవని అర్థం చేసుకొనబడింది. యేసు వాగ్దానము చేయబడిన మెస్సీయయై యుండెను; వాగ్దానము చేయబడిన దేవుని రాజ్యమునకు ఆయన ప్రారంభోత్సవము చేసాడు. యేసు జీవితం మరియు పరిచర్య యొక్క ఇంచుమించుగా ప్రతి కోణం విషయంలో ఆధ్యాత్మిక వికాసం కలిగించుట కోసం మత్తయి వ్రాసిన సువార్త పాత నిబంధన వైపు మన దృష్టిని మళ్లించడం అందరికీ తెలిసిన విషయమే. పునరుత్థానము తరువాత యేసు తన శిష్యులకు అగుపించినప్పుడు, "మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని ..." ఉంటూ ఆయన వారికి అభయమిచ్చాడు (లూకా 24:44). అపొస్తలుల కార్యముల గ్రంథంలోని తొలి పుటల్లో, గల పేతురు బోధలు పాత నిబంధనలో నుంచి ఎత్తి చెప్పబడిన లేఖన భాగములతో నిండియున్నవి. పేతురు మొదటి పత్రికల్లో, అపొస్తలుడు "ప్రవచన వాక్యము" గూర్చి పలుమార్లు ఎత్తి చెప్పుతున్నాడు (1:24, 25; 2:4–10, 22–25; 3:10–12, 20–22; 4:18; 5:5).

సువార్తను బలహీనపర్చుచుండిన అబద్ధ బోధకులను, మరియు వారి బోధలు ఆలకించడానికి ఉన్ముఖులైయుండినవారిని, పేతురు హెచ్చరించాడు, "ప్రవచన వాక్యమందు" "మీరు లక్ష్యమించిన యెడల మీకు మేలు." అబద్ధ బోధకులను అపొస్తలుడు ముఖాముఖిగా,

ముక్కుసూటిగా ఎదుర్కొనడానికి తనను తాను ఆయత్తపర్చుకొనుచుండెను. సిద్ధాంతపరంగా, ఒకరు చెప్పేదానిలో గల సత్యమును పూర్తిగా దాని స్వతఃస్సిద్ధమైన యోగ్యతనుబట్టి అంచనా కట్టడం ఉత్తమం. ఏదియేమైనా, సర్వసాధారణంగా ఇలా జరుగదు. మొదట, మనము వ్యక్తిని అంచనా వేస్తాము, ఆ తరువాత అతడు ఏమైయున్నాడని మనము నిర్ణయించుకుంటామో దాని ఆధారంగా అతడు చెప్పేదానిని అంచనా వేస్తాము. ఆయన సంబోధించుచుండిన క్రైస్తవ సమాజములను అతడు ప్రభావితం చేయాల్సి ఉన్నట్లయితే, మొదట అతడు తన సొంత విశ్వసనీయతను సుస్థాపితం చేసికొనవలసి యుంటుందనే విషయాన్ని అపొస్తలుడైన పేతురు బాగా అర్థం చేసుకున్నాడు. గనుక యేసు రూపాంతరము పొందిన కొండ మీద అతడు అనుభవించిన విషయాలను వారి ముందుంచడం ద్వారా అతడు ఈ పని చేసాడు. ఇంకా, అతడు చెప్పుచుండిన సంగతులలో గల సత్యమును లేఖనములలోని దేవుని సాక్షమే సుస్థాపితం చేస్తుందని సాధికారంతో ప్రకటించాడు.

పేతురు సాక్ష్యము "చమత్కారముగా కల్పించిన కథలు" అని కొట్టిపారేసేవారు సహితం ప్రాచీన ప్రవచనముల యందు "లక్ష్యముంచిన యెడల మేసు." లేఖనము **చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది**. "చీకటిగల చోటు" (*auchmēros*) అని అనుదింపబడిన పదము క్రొత్త నిబంధనలోని ఈ పత్రికలో మాత్రమే గల అనేకమైనవాటిలో ఒకటై యున్నది. అదొక ఆకర్షణీయమైన పదమై యున్నది "దీపము" బొత్తిగా చీకటిగల చోట కాదు, కాని మసక మసకగా, మురికిగా, భయంకరమైన పొగమంచుగల చోట వెలుగుచున్నది. "చీకటిగల చోటు" పేతురు మరియు తన పాఠకులు నివసించుచుండిన లోకమై యున్నది. అది విశ్వాసులు నివసించుట కొనసాగుచుండు లోకమై యున్నది. అంధకారమయమైన ఈ లోకంలో, దేవుని వాక్యము "వెలిగిచ్చు దీపమై" యున్నది బైబిలులోని అత్యంత దీర్ఘ మైన అధ్యాయం, కీర్తనలు 119, ధర్మశాస్త్రములోని మహిమలను ప్రస్తుతించడానికి కేయాయింపబడింది. పేతురు వలె, కీర్తనకారునికి, దేవుని వాక్యము త్రోవకు వెలిగిచ్చుచున్న దీపమై యున్నది. "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగై యున్నది" (కీర్తనలు 119:105).

పేతురు రెండవ పత్రికలోని మృదుమధురమైన, విశేషంగా అలంకారికమైన భాష, **తెల్లవారి వేకువ చుక్క మీ హృదయములలో ఉదయించుచుండగా** అనేది చీకటిగల ఈ లోకం, లేఖనముల చేత కష్టతరంగా వెలిగంపబడు కాలము కొరకు పేతురు ఎదురుచూస్తున్న సందర్భంలో అగ్రభాగాన్ని ఆక్రమించుకుంటున్నది. ఈ చిత్రము సుదీర్ఘ ముగా కనిపెట్టిన రాత్రి సూర్యోదయ సంకేతముల చేత నింపబడినట్లున్నది. బహుశా పేతురు ఆలోచనలు కీర్తనకారుని చేత ప్రేరేపింపబడి యుండవచ్చు: "యెహోవా కొరకు నేను కనిపెట్టుకొనుచున్నాను, నా ప్రాణము ఆయన కొరకు కనిపెట్టుకొనుచున్నది, ఆయన మాట మీద నేను ఆశపెట్టుకొని యున్నాను. కావలివారు ఉదయము కొరకు కనిపెట్టుట కంటె ఎక్కువగా నా ప్రాణము ప్రభువు కొరకు కనిపెట్టుతున్నది; కావలివారు ఉదయము కొరకు కనిపెట్టుటకంటె ఎక్కువగా నా ప్రాణము కనిపెట్టుచున్నది" (కీర్తనలు 130:5, 6).

సంఖ్యాకాండము 24:17, "నక్షత్రము యాకోబులో ఉదయించును" అనే మాటలు "తెల్లవారి వేకువ చుక్క ఉదయించును" అనే పదజాలమును ప్రేరేపించినదను సర్వసామాన్యమైన ఒక ఏకీభావమున్నది. సంఖ్యాకాండము 24:17 మెస్సీయకు సంబంధించిన

ప్రవచనమై యున్నదని క్రైస్తవులు మరియు యూదులు కూడ అర్థంచేసుకుంటారు. ప్రభువు తిరిగి వచ్చుట గూర్చి గ్రంథస్థం చేయబడిన వాక్యభాగంలో, ఈ వేకువ చుక్క "మీ హృదయములలో ఉదయించునని" పేతురు చేర్చబడము ఆశింపబలేదు. బహుశా నూతన యుగారంభంలో వారి ఆశలు మరియు స్వప్నములు నెరవేరినప్పుడు విశ్వాసుల హృదయాలు ఉల్లాసపరచబడునని మాత్రమే పేతురు భావించియుండవచ్చు. ఇదే పత్రికలో అటుతరువాత, యుగాంతము మరియు తీర్పు సందర్భంలో అవే సంఘటనలను అపొస్తలుడు తర్చించాడు. "అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును, ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును" అని పేతురు చెప్పుచున్నాడు (3:10). విశ్వాసులకైతే ఆ దినము ఆనందమయము మరియు వెలుగుమయమైన దినమై యుంటుంది. అరుణోదయమనేది ఒక నూతన జీవితమును, శ్రమ మరియు పాపము లేని జీవితమును సూచిస్తుంది.

**వచనము 20.** విశ్వాసులు "ప్రవచన వాక్యమందు" "లక్ష్యముంచుట మేలు" అనే విషయాన్ని మనస్సులో ఉంచుకొని, వాక్యమునకు ఎందుకు అధికారమున్నదో యను తన వివరమును అపొస్తలుడు కొనసాగించాడు. **ఒకడు తన ఊహనుబట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనము పుట్టదని** విశ్వాసులు తెలిసికొనవలసిన ప్రాముఖ్యతగల **మొదటి** విషయమై యున్నది. ఈ వచనము యొక్క అర్థం, "చెప్పుట" (*epilusis*) అని అనువదింపబడిన నామవాచకముపై ఆధారపడి యున్నది. ఇది ఈ రూపంలో, క్రొత్త నిబంధనలో ఇచ్చుట మాత్రమే అగుపిస్తుంది. ఈ మాట యొక్క పదములకు సంబంధించిన సహజాత శబ్దమునకు "వివరించు" లేదా మార్కు 4:34లోని "విశదపరచు" అని అర్థం; కాబట్టి, "విశదపరచుట" అనేది ఈ నామవాచకమునకు మంచి అనువాదమై యున్నది. ఇంకా, ఈ వాక్యభాగము అస్పష్టంగా ఉన్నది. "విశదపరచుట" అనేది సమాచార ప్రపంచిలో మామూలుగానైతే రెండవ మెట్టైయున్నది. ఒక ప్రసంగీకుడు లేదా ఒక గ్రంథకర్త ఒక ప్రకటన చేస్తాడు; శ్రోత లేదా పాఠకుడు దానిని విశదపారుస్తాడు. "విశదపరచుట" అనే క్రమము లేఖనము గ్రంథస్థం చేయబడినప్పుడు రంగంలోనికి ఎచ్చుట ప్రవేశిస్తుంది? ఈ వాక్యభాగమును గ్రహించడానికి సాధ్యమయ్యేవి రెండు మార్గాలున్నాయి.

మొదటిది, ప్రవక్తలు లేఖనములోని మాటలను గ్రంథస్థం చేసినప్పుడు, వారు బహుశా ఒక స్వప్నమును లేదా వ్యక్తిగత తన్మయత్వ పరిస్థితిని దేవుని నుంచి లభించిన సందేశముగా విశదపరచునట్లు, అవి వారి సొంత ఉపకరణములకు వదిలిపెట్టబడలేదని పేతురు భావించియుండవచ్చు. లేఖనములోని ప్రవచనము ఒకడు వ్యక్తిగత / రహస్య సంఘటనలను విశదురచుటను మించినదై యుండింది. విశదపరచుటలో దేవుడు ప్రత్యక్ష జోక్యముగలవాడై యుండెను. ప్రవక్తలు లేఖనములో గ్రంథస్థం చేసిన మాటలు యాథార్థమైనవై యుండునట్లు ఆయన నిశ్చయపర్చుకున్నాడు. ఈ ఆలోచన పౌలు ధృవీకరిస్తూ పలికిన, "దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము" (2 తిమోతి 3:16-17) వంటిదై యున్నది. పేతురు మనస్సులో అబద్ధ బోధకుల చేత చెప్పబడుచుండిన లేఖనముల చిత్రవిచిత్రమైన అర్థవివరణలుండుట రెండవ సాధ్యతయై యున్నది. లేఖనముల అర్థవివరణ చెప్పడం సంఘం మొత్తంగా చేయాల్సి పనైయున్నదని ఆయన చెప్పుచుండవచ్చు. వ్యక్తిగత అర్థవివరణ అధికారపూర్వకమైనది కాదు. వ్యక్తిగత అర్థవివరణ సంఘము తెలియజెప్పు అర్థవివరణకు అంతరముగలదై యున్నప్పుడు, వ్యక్తిగత అర్థవివరణ కాదు. వ్యక్తిగత అర్థవివరణకై ఉద్దేశింపబడినది కాదు.[11]

మొదటి అర్థవివరణ, నిస్సందేహంగా, సరైనదై యున్నది. అదే "ప్రవచన వాక్యము" 19 మరియు 20 వచనములలోని అంశమై యున్నది. వారు లేఖనముల యెడల శ్రద్ధ వహించవలెనని మొదట చెప్పిన మీదట, ఎందుకు శ్రద్ధ వహించాలో కూడ అపొస్తలుడు విశ్వాసులకు తెలియజెప్పాడు. లేఖనము దేవుని వలన కలిగిన వాక్యమై యున్నది, అది ప్రవక్తల ఊహాగానముల నుంచి కలిగింది కాదు. చర్చనీయాంశమై యున్న "అర్థవివరణ," ప్రవక్త లేఖనమును గ్రంథస్థంచేయునప్పుడు తెలియజెప్పు అర్థవివరణకు సంబంధించినదై యున్నది, కాని దాని అర్థమేమై యున్నదో అని అడిగే పాఠకుని అర్థవివరణకు కాదు.

అధికారము చెలాయించు ప్రవృత్తిగల ఆచారాధిపత్య క్రమము చేత నడిపింపబడు సంఘములు ఈ రెండవ అర్థవివరణమును ఇష్టపడుట ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. లోకమునకు బైబిలును ఇచ్చింది సంఘము గనుక సంఘము మాత్రమే దానిని విశదపరచుటకు తగినదై యున్నదని వాదింపబడుచున్నది. విశదపరచు భారమును వ్యక్తిగతముగా చేపట్టుట చాలా అపాయకరము. "లేఖనములోని ఏ ప్రవచనమైనను ఎవరి వ్యక్తిగతమైన అర్థవివరణ కాదని" రచిస్తూ, KJV అనువాదము వాక్యభాగమును గూర్చిన ఈ గ్రహింపునకు మద్దత్తు పలుకుచున్నది. ఈ అనువాదము ఆశించినంత ఉత్తమమైనది కానప్పటికిని, దానిలో నుంచి కాపాడుకొనదగు ఒక ముఖ్యమైన విషయమున్నది. బైబిలులోని విషయాలను విశదపరచుటకు సామూహికముగా ఇతరులతో కూడ కలిసి చేపట్టుట వ్యక్తిగతంగా చేయబడు పునరాలోచన కంటె కోరుకొనదగినదై యున్నది.

ప్రతి క్రైస్తవ విశ్వాసి ఒక యాజకుడై యున్నందువలన (1 పేతురు 2:5; ప్రకటన 1:6), లేఖనమును పఠించుట, విశదపరచుట, మరియు దానిలో బయలుపరచబడిన సందేశమును ఉపదేశించు బాధ్యతను ప్రతి ఒక్కరు అంగీకరించవలసి యున్నది. ఏదియేమైనా, లేఖనమును విశదపరచుటకు ప్రయత్నించువాడు సంఘము యొక్క మౌలిక సూత్రము లేక సిద్ధాంతము నిరాకరింపబడునట్లు విశదపర్చుచున్నట్లయితే, ఇంచుమించుగా వాడొక్కడే ఈ విధంగా విశదపర్చుచున్నాడని తెలిసికొనినట్లయితే, ఆత్మసంబంధంగా పరిపక్వతచెందిన విశ్వాసులు విశదపరచునప్పుడు వాడు ఆలకించడం ఆశీర్వాదకరమవుతుంది. వానికి ఇతరుల నుంచి ప్రాప్తించు ఆదేశముల ఆధారంగా తాను విశదపర్చుచున్న విషయాలను పునఃసమీక్షించుకొనవలెను.

**వచనము 21.** ఇంతచెప్పినా ఇంకా ఏదైన అపార్థం ఉండవచ్చునేమో అనడానికిగల అవకాశాన్నిబట్టి, అపొస్తలుడు దీనిని మరొక పర్యాయం స్పష్టం చేస్తున్నాడు. ఏది ప్రవచనము కాదో దానిని తన పాఠకులు తెలిసికొనవలెనని పేతురు ఆశించాడు; ఆ తరువాత, ప్రవచనము ఏమైయున్నదో కూడ వారు తెలిసికొనవలెనని కోరుతున్నాడు. **ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు, గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి.** ఈ సందర్భంలో, పేతురు లేఖనములను విశదపర్చుట గూర్చి కాదు, కాని దాని మూలము గూర్చి ఆందోళన చెందుచుండెను. పేతురు యొక్క ధృవీకరణములోని అంతర్భావములు విస్తృతమైన పరిణామములుగలవై యున్నవి. ఈ అంతర్భావములలో దేనినైనను సుదీర్ఘంగా చర్చింపబడుచున్న విషయము "ప్రవచనము," మనము ఇదివరకు చూచిన విధంగానే, పాత నిబంధనలోని మొత్తం అంశమై యున్నది. ఇదే ప్రకరణములో క్రొత్త నిబంధనను కూడ ఉంచదలచినట్లయితే బాహ్యానిక్షేపం

కొంత అవసరమై యుంటుంది. ఇంకా, ఇటువంటి బాహ్యానిక్షేపం నియమాలను మీరినదై యుండదు. వారు కూడ పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడినారను అనుభవం పౌలు మరియు క్రొత్త నిబంధనలోని ఇతర గ్రంథకర్తలు కలిగియుండిరి (1 కొరింథీయులకు 2:13; 1 థెస్సలొనీకయులకు 1:4-5).

రెండవదిగా, బైబిలు "పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడిన" మనుష్యులు "దేవుని మూలముగ పలికిన" దాని ఫలితమై యున్నందు వలన, లేఖనము విశ్వసనీయమైనదై యున్నదని రుజువగుచున్నది. బైబిలు గ్రంథంకర్తలు వారి సందేశములను విదితంగా వివరించడానికి సామాన్య భాషా మర్యాదలను ప్రయోగించారు, గనుక చరిత్ర సంబంధమైన వివరములను, మతపరమైన ఆదేశములను, లేక నైతిక విధివాచకములను నివేదించుటలో లేఖనము పొరపాటు పడదు. ఇలా చెప్పుకొనుచున్నాము గనుక, "పొరపాటు" అనే మాటలో గల అనివార్యమైన వివరమును నిర్ధరించు కార్యము ఎంతో మిగిలియున్నది. బైబిలులో ఎటువంటి పొరపాటులైనను జరుగకుండా అది రచింపబడుచుండినప్పుడు మరియు ప్రసరింపజేయబడినప్పుడు పరిశుద్ధాత్మ దానిని కాపాడాడు అనడానికి నిదర్శనము లేదు. అయితే రుజువు ఇందుకు పరస్పరం ప్రతికూలమైనదై యున్నది. ప్రసరణ ప్రక్రియలో పొరపాట్లు జపుగుటకు అవకాశములు కలవని, కొన్ని పర్యాయములు అది వాస్తవమని, మనము అంగీకరించవలెను.

ఇంతేగాక, అనువాదము పొరపాటుపడని ప్రక్రియ కాదు. అది పొరపాటుపడనిదైనట్లయితే, మనకు బైబిలు యొక్క బహుళ అనువాదములు అవసరం లేదు. ప్రేరేపింపబడిన ఒక్క అనువాదం సరిపోతుంది. అనువాదకులు ఆదిమ భాషను అర్థవివరణ చెప్తూ దానిని అనువదించునప్పుడు వారి ఉత్తమమైన యుక్తాయుక్త పరిజ్ఞానాన్ని ప్రయోజనపర్చుకోవాలని వారు విజ్ఞప్తిచేయబడుచున్నారు. అనువాదములలో పొరపాట్లుంటాయని మనము అంగీకరించవలెను. ఈ విషయం కలత కలిగించునదై యున్నప్పటికిని, ముఖ్యంగా ఒకరు ఈ విషయాన్ని మొదటిసారి ఎదుర్కొనినప్పుడు, బైబిలుకు సంబంధించిన వేలకొలది చేతిరాత ప్రతులు పదిలపర్చబడి యున్నవనే గ్రహింపుతో మనము ఊపిరి పీల్చుకొనవచ్చు. సమయమంతా ఓపికతో కూర్చొని వివరాలను జల్లిస్తూ, భిన్నాభిప్రాయాలు తలెత్తినప్పుడు చేతిరాత ప్రతుల ప్రామాణిక విలువలను అంచనావేస్తూ వారి జీవిత కాలమంతటిని వెచ్చించిన బైబిలు పండితులకు మనము ఎంతో ఋణపడియున్నాము. ఆదిమ స్వీయరచనలు ప్రేరేపింపబడిన విధంగా, అనువాదములు ప్రేరేపింపబడినవి కావు, గనుక బైబిలును ఆంగ్లములోనికి అనువదించుటలో సూక్ష్మాతి సూక్ష్మాంశముల గూర్చి పట్టుదలతో కూడిన శ్రద్ధ వహింపబడిందనే నమ్మకం మనము కలిగియుండవచ్చు. మనము తగు జాగ్రత్తపరులమై యుండవలెను, కాని మనము ఆయన నామము ధరింపవలెననియు, మనము తగు విధంగా జీవించవలెననియు ఆదేశములనిచ్చు దాని ద్వారా దేవుడు మనలను పిలుచు సందేశము మనకు అందుబాటులో ఉన్నది అనే ఆత్మవిశ్వాసం మనము కలిగియుండవచ్చు.

## అన్వయము

### దేవుని ప్రేమ (1:3)

బహుశా క్రైస్తవ సిద్ధాంతములో అత్యంత ప్రాథమికమైన విషయం "దేవుడు ప్రేమయై యున్నాడు" అనే సామాన్య ధృవీకరణమై యున్నది. ఇది అప్పుడప్పుడు, బహు బాధాకరంగా పరీక్షింపబడు ఒక ఒప్పుకోలై యున్నది.

నవ మాసములు నిండిన గర్భవతియై తన తొలి చూలు బిడ్డను కనడానికి ఆతురతతో వేచియున్న ఒక యౌవన స్త్రీ గూర్చి ఊహించుకొనండి. బిడ్డ పుట్టాడు, ఈ వార్త తల్లికి తెలుపబడింది. అయితే ఆ బిడ్డకు బుద్ధిమాంద్యమున్నదని తెలిసింది. గనుక యౌవనురాలైన ఈ తల్లి నీ వంక చూస్తూ, "దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడా? ఆయన ఈ బిడ్డను ప్రేమిస్తున్నాడా? నా బిడ్డ విషయంలో ఇలా జరుగడానికి దేవుడు ప్రేమయై యున్నాడనేది అంత చులకనగా చూడబడాల్సిన ఒప్పుకోలు కాదు. దాని వెనుక ఎంతో శ్రమ ఉన్నది. అని రీతుల్లో అగుపిస్తున్నట్లు, కొన్ని పర్యాయములు అమాయకులైన వారు తాము చేయని నేరానికి శ్రమ ననుభవిస్తుంటారు. దేవుడు తన వారిని ప్రేమిస్తున్నట్లయితే, ఆయన సర్వశక్తిమంతుడై యున్నట్లయితే, అమాయకులు శ్రమనొందునట్లు ఆయన ఎందుకు అనుమతిస్తున్నాడు?

దేవుడు "జీవమునకును భక్తికిని కావసినవాటినన్నిటిని మనకు దయచేసియున్నాడని" ధృవీకరింపబడుచున్న విషయం పేతురిచ్చుచున్న సమాధానమై యున్నది (1:2-3). అనగా దేవుడు తన సంకల్పమును సాధించుట కొరకై లోకములోని పాపము మరియు దుష్టత్వము ద్వారా పని చేయగలడు మరియు పనిచేస్తున్నాడనేది దీని ధ్వనింపై యున్నది: క్రైస్తవులు తమ సమస్తమును నజరేతువాడైన యేసు మీద వేసినప్పుడు వారు జీవము మరియు భక్తి వైపున ఉన్నారు. లోకమును పరిపాలించుట అది దేవుని పని. ఆయనను ప్రేమిస్తూ ఆయన యందు నమ్మకముంచుట సృష్టి చేయాల్సిన పని. ఆయన సమస్త మార్గములు మనకు తెలియవని మనము ఒప్పుకొనుచున్నాము. మనలను మనము ఆయన శ్రద్ధకు అప్పగించుకొనుటకు సరిపడునంతగా మనము వాటిని ఎరుగుదుము. యేసు క్రీస్తు ద్వారా, పాపము నుండి రక్షింపబడుటకు మరియు నిత్య జీవము గూర్చి నిరీక్షించుటకు ఆయన గూర్చి మనము చాలినంత ఎరుగుదుము.

### సంబంధింత వాక్యము (1:5-8)

పేతురిచ్చిన క్రైస్తవ సద్గుణముల జాబితా గలతీయులకు 5:22, 23లోని **ఆత్మ** ఫలముతో సంబంధముగల అనేక విషయాలు కలిగియున్నది. ఈ ఇరువురు రచయితలు, అనగా పేతురు మరియు పౌలు, వారు జాబితాగా ఇచ్చిన లక్షణములు ఏదో ఒక అవగాహన చొప్పున "ఫలములై" యున్నవని అర్థం చేసుకున్నారు. ఆయన జాబితాలోని లక్షణాలు క్రైస్తవులు "నిష్ఫలులు" కాకుండునట్లు వారిని కాపాడునని పేతురు సెలవిస్తున్నాడు. క్రైస్తవులు జీవించాల్సిన తీరు గూర్చి మనము ఆలోచన చేయగలుగునట్లు ఈ మాటలు మనకు పదసంపదనిస్తాయి. మనము చెప్పలేకపోతున్న భావనల గూర్చి ఆలోచించుటతో మనము కష్టపడుతున్నాము.

అనుభవం మన పదసంపదను రూపొందిస్తూ మన ఆలోచనా ధోరణిని మలుస్తుంది.

ఉదాహరణ మంచును చూచు ఎస్కిమో దానిని అనేక పేర్లతో పిలుస్తాడు. ఉష్ణమండల ప్రదేశంలో నివసించువానికి మంచును గూర్చిన ఏ పేరూ ఉండదు. ఉష్ణమండలములో నివసించువాడు మంచు గల వాతావరణం లోనికి మార్చబడినప్పటికని వానికి మంచు విషయంలో అర్థమేమీలేని వెవ్వేరు పేర్లు ఎస్కిమోకు తెలియును గనుక ఈ ఎస్కిమో మంచులో అగుపించు తేడాలు తెలిసికొనగలడు. ఎస్కిమో మాటలు లేకుండా, ఉష్ణమండలము నుంచి వచ్చినవాడు మంచు కణికల్లో గల తేడాను తెలిసికొనజాలడు.

అదే విధంగా, మనము దేవునితో కూడ కలిగియుండు అనుభవం, ఆయన ఎవరై యున్నాడు మరియు ఆయన ప్రజలు జీవించవలెనని ఆయన ఆశిస్తున్న జీవిత విధానమేమై యున్నది మొదలైన విషయాలు మనము గ్రహించడానికి మనకు పేర్లు మరియు మాటలు తెలియజేస్తుంది. ఒక ప్రక్క “ఆశానిగ్రహము,” మరొక ప్రక్క “భక్తి”కి మధ్య గల సూక్ష్మమైన భేదముల గూర్చి యోచించుట ద్వారా నైతిక సున్నితత్వములు పెంపొందించబడును. “సహోదర ప్రేమ” అనేది సర్వసాధారణంగా చెప్పుకొనబడు “ప్రేమ” వంటిది కాదు. ఆయన ప్రజలు ఆ యా సద్గుణములను ఆలింగనము చేసికొనవలెనని వాటిని పేర్కొనిన మీదట, మనము వాటిని గుర్తించుటకు, వాటి గూర్చి ఆలోచించుటకు, మరియు వాటిని మన జీవితమునకు మాదిరిగా ఉంచుకొని నడుచుకొనగల మార్గమును దేవుడు మనకు అనుగ్రహిస్తున్నాడు.

**మీ పిలుపును మరియు ఏర్పాటును నిశ్చయపర్చుకొనుడి (1:8-11)**

పేతురు పేర్కొన్న సద్గుణములను క్రైస్తవుడు తన జీవితంలో పుష్కలంగా నింపుకున్నప్పుడు, వాటిని వాడు అభ్యసించినప్పుడు, క్రీస్తును గూర్చిన జ్ఞానము స్వతఃసిద్ధమైన అనుబంధ ఉత్పత్తి యవుతుంది. తన జీవితమునకు క్రైస్తవ కృపలను కలుపుకొను ఏ ఒక్కరైనను జ్ఞానము విషయంలో గొడ్డుమోతుతనము గలవారై మరియు నిష్ఫలులై యుండజాలరు. పేతురు ఆచరణాత్మకమైన జ్ఞానం గూర్చి చెప్పుచుండెను, సిద్ధాంతపరమైన జ్ఞానం గూర్చి కాదు. ఇంకా, ఈ రెండూ ఒకటే కావు. ఉదాహరణ ఒకడు ఆ యా వ్యాయామముల గూర్చి పుస్తకంలో చదువవచ్చు, కాని వాడు సంబంధిత శిక్షణను తన జీవిత కాలములో అనేక సంవత్సరములు అభ్యసించిన తరువాతే వ్యాయామములనగా ఏమిటో తెలసికుంటాడు. అపొస్తలులకే తెలియని అనేక విషయాలు వారికి తెలియునని పేతురు ఎదుర్కొనుచుండిన అబద్ధ బోధకులు సాధికారపూర్వకంగా చెప్పుచుండిరి. వీరి దృష్టిలో జ్ఞానమనేది దీక్షపొందినవారికి మాత్రమే ఉద్దేశించినది మరియు పంచుకొనడాకి రహస్యమైనదై యుండింది. పేతురు దృష్టిలో, జ్ఞానము మరియు భక్తి వేరుచేయబడజాలని విషయములై యుండినవి.

జ్ఞానము సిద్ధాంతపరమైనది కాదు. అది ఒకరు జీవించు విధానమునుబట్టి గ్రహించనగును. ఉదాహరణ ఒకడు లక్ష్యసాధన కోసమైన విడవని తదేక దీక్ష గూర్చి చదువవచ్చు, కాని వాడు తదేక దీక్ష అనగా ఏమిటో మరియు అందుకు అవసరమైన సామర్థ్యము వానికెంత ఉన్నదో, వాడు దానిని చేపట్టినప్పుడే అది తెలుస్తుంది. అదే విధంగా, ఒకడు ఆశానిగ్రహమును అభ్యసించినప్పుడే, ఆశానిగ్రహమనగా ఏమిటో అర్థమవుతుంది. తదేక దీక్ష, ఆశానిగ్రహము, మరియు క్రైస్తవ ఇతర సద్గుణములను ఎరిగియుండుట, క్రీస్తును

ఎరిగియుండుటకు సంబంధంలేని విషయం కాదు. అభ్యసించుట ఎరుగుట యొక్క అమ్మయై యున్నది. "ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల, అవి మన ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండ చేయునని" అపొస్తలుడు తన పాఠకులకు అభయమునిస్తున్నాడు. మరొక ప్రక్క ఒకడు క్రీస్తును ఒప్పుకొనుచునే క్రైస్తవ ఉపదేశములకు సంబంధించిన ఈ సాక్షాత్కారములను ఎరిగియుండుటలో విఫలుడైనట్లయితే వాడు గ్రుడ్డివాడుగనే పరిగణింపబడును మరియు వాడు తన గత పాపముల నుంచి పవిత్రుడు గావింపబడినాడనే విషయాన్ని వాడు మరచిపోయాడు (అనగా, వానికి తెలియదు).

**సత్యమందు స్థిరపరచబడుట (1:12-18)**

"సత్యము" సంపూర్తిగా అవగాహన చేసికొనుటకు కష్టతరమైన పదమై యున్నది బైబిలులో అదొక భారీ పదమై యున్నది. యేసు, "మీరు సత్యమును తెలిసికొందురు, అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయునని" చెప్పాడు (యోహాను 8:37-38). పిలాతు వలె గాక, మనుష్యులు సత్యమును తెలిసికొనగలరనే భావంతో బైబిలు మొదలౌతున్నది మరియు ముగియుచున్నది.

కొందరైతే ప్రపంచంలోని ఏ అంశం పేరు చెప్పినా సంబంధిత సత్యమంతా వారికి తెలుసునన్నట్టు ప్రవర్తిస్తారనే విషయం మనలో చాలా మందికి తెలుసు. శ్రేష్ఠమైన ఉదయకాల ఉపాహారమునకు సంబంధించిన తృణధాన్యము మొదలుకొని, భారత దేశంలోని వాతావరణ పరిస్థితులు, నీతి నియమాలకు సంబంధించిన సకల సమస్యలకు, సమాధానాలు వారికి తెలియును. అట్లయినను, ఏ విషయం గూర్చి అడిగినా వారికి కచ్చితంగా ఏమీ తెలియదన్నట్టు అగుపించేవారిని కూడ నేను చూసాను. మొత్తంమీద, మన ప్రపంచంలోని ప్రజలు, మన తాతలు తండ్రులు ఎరిగియుండిన వాటి గూర్చిన సత్యమును వారు తెలిసికొనగలరనే విషయమై తక్కువగా ఒప్పింపబడినవారై యున్నారు.

వారు సత్యమును తెలిసికొనగలరని అపొస్తలుడైన పేతురు ఆయన తన రెండవ పత్రికలో సంబోధించిన క్రైస్తవులకు హామీ ఇస్తున్నాడు. పేతురు పలుకులు ప్రాముఖ్యమైన ధ్వనింపులుగలవై యున్నవి.

(1) *సత్యము కొరకు శ్రద్ధగా వెదికేవారు దానిని కనుగొందురు.* అవసరమైన సత్యములను అన్నింటినీ ఎరిగియున్నామను ఆత్మస్థైర్యం కలిగియుండునట్లు మనము సమస్త సత్యమను తెలిసికొనవలసిన అవసరం లేదు. అపొస్తలుడు, "కాబట్టి, మీరు ఈ సంగతులను తెసికొని మీరంగీకరించిన సత్యమందు స్థిరపరచబడి యున్నను, వీటిని గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను" అని రచించాడు (2 పేతురు 1:12).

పేతురు మరియు ఇతరులు యేసుతో కూడ ఉండినప్పుడు వారు స్వయంగా చూచిన మరియు వినిన విషయాలను ప్రపంచానికి ప్రకటించారు. యేసు గ్రుడ్డివానిని ముట్టి స్వస్థపరచుటను వారు చూశారు. ఆయన తుఫానును నిమ్మళింపజేసినప్పుడు మరియు అద్భుతకరంగా ఐదు వేల మందికి ఆహారం పెట్టినప్పుడు వారక్కడ ఉండిరి. యేసు, ప్రభువై యున్నాడని సాక్ష్యమిస్తూ దేవుని నోట నుండి వచ్చిన స్వరం రూపాంతర కొండ మీద వినబడినప్పుడు వారక్కడ ఉండిరి. "'ఈయన నా ప్రియ కుమారుడు ఈయనయందు

నేను ఆనందించుచున్నాను' అను శబ్దము మహా దివ్య మహిమ నుండి ఆయన యొద్దకు వచ్చినప్పుడు … మేము ఆయనతో కూడ ఉండినవారమై, ఆ శబ్దము ఆకాశము నుండి రాగా వింటిమి" అని చెప్పుతూ, పేతురు తన సాక్ష్యమును తెలియజెప్పుచున్నాడు (2 పేతురు 1:17, 18).

పేతురు మాటలు వినినవారిలో కొందరు అతడు, "చమత్కారముగా కల్పించిన కథలు" చెప్పుతున్నాడని సాధికారంతో చెప్పారు. అపొస్తలుడు దీనిని ఖండించాడు. పేతరు సాధికారంతో ప్రకటించిన విషయాన్ని ఇలా దండాన్వయము చేయవచ్చు: "మనము ఏ విషయం గూర్చి మాటలాడుచున్నామో అది అన్యమతారాధికులకు సంబంధించిన అదే కల్పిత గాథలు కావు. మేము అచ్చట ఉంటిమి. ఈ సంఘటనలు సంభవించినవి. మేము సత్యమే చెప్పుచున్నాము." మనలో ఏ ఒక్కరికైనను ప్రతి విషయం గూర్చిన సత్యం తెలియదు. నిశ్చయంగా దేవుని గూర్చిన సంపూర్తి సత్యం మనకు తెలియదు. అట్లయినను, "ఇది సత్యము" అని మనము ఖచ్చితంగా చెప్పగలవి కొన్ని విషయాలున్నాయి. బైబిలు దేవుని వాక్యమై యున్నది. ఇది నిత్య సత్యం. నజరేయుడైన యేసు, క్రీస్తై యుండెను, క్రీస్తై యున్నాడు. ఇది నిత్య నిజం. దేవుడు పరలోక నివాసమును విడిచిపెట్టాడనేది సత్యం. నజరేతువాడైన యేసు మనుష్యుల మధ్య జీవించాడు మరియు ఆయన వారిని విమోచించాడు.

(2) *సత్యమనేది నమ్మవలసినది మాత్రమే కాదు, అది లోబడవలసిన విషయం కూడ అయియున్నది.* రక్షింపబడుటకు మనము చేయవలసినదేమిటో మనము తెలిసికొనగలము. మనము ఎటువంటి జీవితములు జీవించాలని దేవుడు కోరుతున్నాడో మనము తెలసికొనగలము. సత్యమును మనస్సుతో అర్థంచేసుకొనవలెను, అయితే సత్యము సిద్ధాంతమును మించినదై యున్నది. సత్యము మనుష్యులు చేసే పనుల్లోనే ప్రత్యక్షంగా అగుపిస్తుంది. పౌలు ఇలా చెప్పుచున్నాడు,

> ఆయన (దేవుడు) ప్రతివానికి వాని వాని క్రియలు చొప్పున ప్రతిఫలమిచ్చును: సత్క్రియను ఓపికగా చేయుచు మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి నిత్యజీవము నిచ్చును; అయితే భేదములు పుటించి సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారి మీదికి, దేవుని ఉగ్రతయు రౌద్రమును వచ్చును (రోమీయులకు 2:6-8).

మరొక చోట అపొస్తలుడు, "మీరు బాగుగా పరుగెత్తుచుండిరి; సత్యమునకు విధేయులు కాకుండ మిమ్మును ఎవడు అడ్డగించెను?" అని చేర్చుతున్నాడు (గలతీయులకు 5:7). సత్యమనేది ఒక పర్యాయము ఒప్పుకొని ఆ మీదట అలక్ష్యముచేయదగు విషయం కాదు. సత్యములు ఆలింగనము చేసికొనవలసిన అంశములై యున్నవి.

దేవుడు ఆయనకు బయలుపరచిన సత్యమును తన పాఠకులు జ్ఞాపకము చేసుకొనవలెనని వారికి జ్ఞాపకము చేయుట, తన పత్రికను రచించుటలోని అతని ప్రధాన ఉద్దేశములలో ఒకటై యున్నదని పేతురు సుస్పష్టం చేసాడు. గతంలో ఆయన వారికి సత్యమును ప్రబోధించాడు. గనుక ఇప్పుడు దానిని వారి మనస్సులో స్థిరపరచవలెనని ఆశిస్తున్నాడు. "నేను ఈ గుడారములో ఉన్నంతకాలము ఈ సంగతులను జ్ఞాపకముచేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచుకొనుచున్నాను" (2 పేతురు 1:13-14). అటుతరువాత ఆయన,

"ప్రియులారా, యీ రెండవ పత్రిక మీకిప్పుడు వ్రాయుచున్నాను ... మీకు జ్ఞాపకముచేసి నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నానని" రాస్తున్నాడు (2 పేతురు 3:1-2).

సంఘ సభ్యులను ఉత్తేజపరుస్తూ వారిలో ఆసక్తిని పెంచడానికి సంఘము నూతన విషయాలను ఆవిష్కరించాలనే సిద్ధాంతం అతటా ప్రబలియున్నది. ఏదో ఒక క్రొత్త విషయాన్ని వింటూ దానిని ఇతరులకు చెప్పుటకు మాత్రమే జీవించుచుండిన ఏథెన్సు పట్టణవాసుల వంటి వారు కొందరున్నారనేది నిజం (అపొస్తలుల కార్యములు 17:21). క్రొత్త విషయాలు ఆకర్షణీయంగా ఉంటాయి, కాని ఎప్పుడు చూచినా ఏదో ఒక మార్పు కోసం తృష్టగొనువారు దేనితోనైనా ఎంతో ఎక్కువ కాలం తృప్తిచెందడమనేది చాలా వరకు అసంభవము. దేవుని ప్రజల బోధలు మరియు ఆచరణలు ఆసక్తికరంగా ఉండటానికి అవి క్రొత్తవిగా ఉండనవసరం లేదు. సందేశం పాతదే అయినా, ఇదివరకు విన్నదే అయినా దానిని వినే శ్రోత యొక్క ఆశలు మరియు భయములను సూటిగా సంధించినప్పుడు అది ఆసక్తికరంగానే ఉంటుంది. నాకొక పాత స్నేహితుడున్నాడు. ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు మేమిద్దరం కలిసి విద్యనభ్యసించాము. మేమిద్దరము యింకా ఇద్దరు స్నేహితులతో కలిసి సాధారణంగా యౌవనులు చేసే కొంటె పనులు చేయుచుంటిమి. మేమిద్దరం కలుసుకున్నప్పుడు, వాటి గూర్చి ముచ్చటించుకొనెడివారము. అవి మా ఇద్దరి చరిత్రలో ఒక భాగమయ్యాయి. మా ఇద్దరికీ ఉన్న ఒకే అనుభావాలు మాకు ఎన్నడైనను చికాకు కలిగించలేదు. మేమిద్దరము ఉల్లాసంగా సమయం గడుపడానికి మాకు ఏదో ఒక క్రొత్త విషయమే ఉండవలసిన అవసరం లేదు.

క్రైస్తవులు కుటుంబ సభ్యులుగా పాలుపంచుకొనుచుందురు. అబ్రాహాము విశ్వాసులకు తండ్రి. మోషే ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రము నిచ్చినవాడై యుండెను. దావీదు వారికి రాజై యుండెను: యెషయా మరియు యిర్మీయా వారి ప్రవక్తలై యుండిరి. యేసే ప్రభువై యున్నాడనే సత్యం మనము చెప్పుకుంటున్న కథను పరాకాష్టకు చేర్చుతుంది. క్రైస్తవులు కూడుకున్నప్పుడు వారు ఇతరులతో పంచుకొను చరిత్రలో భాగమైయున్న విషయాల గూర్చి ముచ్చటించుకొనుచుందురు. వారి పితరుల అనుభవాలు వారు విశ్వసనీయమైనవారై యుండునట్లు వారిని ఉసిగొల్పును. దేవుడు విశ్వాసులను ఎలా రక్షించాడో ఆ వివరమును గ్రంథస్థం చేయబడిన యేసు మరియు పౌలు యొక్క ప్రబోధములు వారికి తెలియజెప్పును. యేసు మరలా వచ్చునని అవిశ్వాసులందరు విశ్వసనీయంగా ఎదురుచూచుచున్నారు. సంఘ సభ్యుల సావధానమును కాపాడుట కొరకు బోధకులు క్రొత్తది మరియు శ్రోతల మనస్సులో ముద్రవేయునదైన ఏదో ఒక విషయాన్ని చెప్పాల్సివుంటుందని, చేయాల్సివుంటుందని అనుకొనడానికి వారు అలవాటు పడిపోవచ్చు. క్రొత్త విషయాలు త్వరలోనే పాతవైపోతాయి; కాని మన సామాన్య కథ ఎన్నటికినీ పాతబడదు. మనము ఏమైయున్నామో అది మనకు తెలియజెప్పుతుంది. క్రైస్తవ సిద్ధాంతము మరియు క్రైస్తవ జీవితం సత్యములో నాటబడినవై యున్నవి.

(3) *సత్యము దేవుని ప్రజలను వారి మరణము మరియు రానైయున్న యుగము కొరకు సిద్ధంచేస్తుంది.* ప్రభువు అతనితో చెప్పిన మాటలను పేతురు జ్ఞాపకం చేసుకున్నాడు. సత్యము మరియు అట్టి జ్ఞాపకములో తననుతాను చుట్టివేసికొనుచు, ఆదరణ మరియు అభయము పొంది, అపొస్తలుడు ఆసన్నమై యుండిన అతని మరణము గూర్చి మాట

లాడుచున్నాడు. ఆయన, "మరియు మన ప్రభువైన యేసు క్రీస్తు నాకు సూచించిన ప్రకారము నా గుడారమును త్వరగా విడిచిపెట్టవలసివచ్చునని యెరిగి" అని రాస్తున్నాడు (2 పేతురు 1:13-14).

అపొస్తలుడు యోహాను 21వ అధ్యాయంలో గ్రంథస్థం చేయబడియున్న ఒక సంఘటనను ప్రస్తావించాడని స్పష్టమవుతుంది. యేసు సిలువవేయబడినాడు. పేతురు మరియు ఇతర శిష్యులు వారి ఇదివరకటి జాలరుల వృత్తినే చేపట్టవలెనని గలిలయ సముద్రములోనికి వెళ్లారు. యేసు వారికి ప్రత్యక్షమై వారిని ప్రోత్సహించాడు. పేతురు మరణము గూర్చి యేసు అతనితో వ్యక్తిగతంగా మాటలాడాడు. యోహాను 21:18, 19 ఇలా సెలవిస్తున్నది,

> "నీవు యౌవనుడవై యుండినప్పుడు, నీ అంతట నీవే నడుము కట్టుకొని నీకిష్టమైన చోటికి వెళ్లుచుంటివి; నీవు ముసలివాడవైనప్పుడు, నీ చేతులు నీవు చాచుదువు, వేరొకడు నీ నడుము కట్టి నీ కిష్టము కాని చోటికి నిన్ను మోసికొని పోవునని నీతో నిశ్చయముగా చెప్పుచున్నానని అతనితో చెప్పెను." అతడు ఎట్టి మరణము వలన దేవుని మహిమపరచునో దాని సూచించి, ఆయన ఈ మాట చెప్పెను.

అమెరికా దేశస్థుల జీవితంలో, నిషేధింపబడిన అంశముగా మరణము స్థానాన్ని స్త్రీ పురుష సంయోగం అక్రమించుకున్నదని చెప్పుకొనబడుతుంది. ఇది నిజమే అనిపిస్తుంది. స్త్రీ పురుష సంయోగమునకు సంబంధించిన విషయము ప్రాథమిక పాఠశాలలోనే ప్రవేశపెట్టబడింది, కాని మరణమనేది ఎవరి నోట కూడ ఎక్కువగా వినబడదు. మరణమునకు సంబంధించిన వాడుకలు మారిపోవుట ఆసక్తికరంగా ఉన్నది. డెబ్బై ఐదు సంవత్సరముల క్రితం, ఎవరైనా ఒకరు మరణించినప్పుడు చనిపోయినవారు వారి ఇంటి యొద్ద కనీసము ఐదు నుంచి ఏడు రోజుల వరకు ఉంచబడుచుండిరి. పొరుగువారు శవజాగరం కొరకు వచ్చుచుండెడివారు. ఈ విధానం రాను రాను సమాధిచేయబడిన వారికి సంబంధించిన కుటుంబమును కొద్ది రోజుల పాటు సందర్శించడమగా మారింది. కాలము దొర్లిపోయిన కొలది సందర్శన దినములు సహితము తగ్గిపోయాయి. ఈ నాడు చనిపోయినవారికి సంబంధించిన కుటుంబాన్ని ఇతరులు ఒక రోజు కంటె ఎక్కువ సార్లు సందర్శించడం మహా కష్టతరంగా మారింది, అది కూడ అంతంత మాత్రమే అంత్యక్రియల విధానాలు మారిపోయాయి. శవములు దహనం చేయబడుట సర్వసాధరణమైపోయింది. జ్ఞాపకార్థ కూటము గంభీరంగా మననం చేయడం కంటె ఎక్కువ తరచుగా "తిని, త్రాగి, సుఖించు" అన్నట్టుగా మారిపోయింది. ఇదంతా చూస్తూవుంటే, ఇంతకూ మరణమంటే మనము ఏమనుకుంటున్నామో అర్థంకాదు. ఒకరు మరణించినప్పుడు, దానిని మనము ఎంత త్వరగా మర్చిపోతే అంత మంచిదనుకుంటాము. మరణము గూర్చి మాటలాడుటకుగాని దానితో వ్యవహరించుటగాని మనము ఆశించడం లేదు. తన పాఠకులు మరణము గూర్చిన సత్యము ఎదుర్కొనవలెనని పేతురు వారికి పిలుపునిచ్చుచున్నాడు.

దుఃఖమేమీ కలుగనట్లు కనబడుచుండిన, నిశ్చయంగా భయమేమీ లేని, తన మరణము గూర్చి పేతురు వర్ణించాడు. మరణము జీవితములోని విషయాలన్నిటి వరుసక్రమంలో స్వాభావికమైన ఒక భాగమై యున్నది. దేవుడు మనలను ఈ తీరుననే సృష్టించాడు.

మరణించువారు జీవించియుండు మానవులు మాత్రమే కాదు. కుక్కలు మరియు గొఱ్ఱెలు మరియు దుప్పి – సకల ప్రాణులు మరణిస్తాయి. ఒకని మరణము ఒక ఆవు లేదా ఒక గుఱ్ఱము అనుభవించే అదే మరణము వంటిదేనా అన్నదే మానవ జాతిని పట్టి పీడిస్తున్న ప్రశ్నయై యున్నది. మనుష్యులు మరణించినప్పుడు, కేవలము వారి ఉనికి మాత్రమే ఊడిపోయిందా? కాలగర్భంలో, మన సొంత వనరులు గాక ఇతరమైనదేదియు అందుబాటులో లేనప్పుడు, ఈ ప్రశ్నకు సమాధానం దొరకదు. మరణము గూర్చి మనకు ఏదైనా సత్యము తెలియాలంటే, దేవుడే మనతో మాటలాడాలి. యేసును మృతులలో నుంచి లేపుట ద్వారా, ఒకడు మరణించినప్పుడు అతని మరణము ఒక జంతువు మరణము వంటిదే కాదని ఆయన స్పష్టం చేసాడు. స్త్రీపురుషులు నిరంతరము జీవిస్తారు. జీవితం ఈ లోకమునకు ఆవల సహితం కొనసాగుతూనే ఉంటుంది. సత్యం, ఇదే.

*ముగింపు.* సకల యుగముల యందలి మానవులకును దేవుడు బయలుపరచిన సత్యమునకును మధ్య బైబిలు యథార్థమైన అనుసంధానమై యున్నది. సత్యము, తెలిసికొనదగినదై యున్నది. లోబడవలసినదై యున్నది. ఈ లోకము అంతమయినప్పుడు లెక్కఒప్పజెప్పవలసి యుండుననేది సత్యమై యున్నది. తీర్పు తీర్చుటకు యేసు తిరిగి వచ్చును.

**ప్రేరేపణ (1:20, 21)**

బైబిలు దేవుని చేత ప్రేరేపింపబడిందని విశ్వాసులు ధృవీకరించునప్పుడు పరిష్కరింపబడవలసిన కష్టతరమైన ప్రశ్నలున్నాయి. ప్రేరేపణ ఎలా పనిచేస్తుంది? పరిశుధాత్మ ఒకని మనస్సును తన స్వాధీనంలోనికి తీసుకొని వాని ద్వారా ఒక సందేశమును ప్రబోధిస్తుంటాడా? గ్రంథకర్త పరిశుద్ధాత్మ ప్రయోగించుకొను ఒక యాంత్రికమైన సాధనమా? ప్రేరేపింపబడిన గ్రంథకర్త యొక్క సొంత జ్ఞాపకశక్తి, పదసముదాయము, మరియు అనుభవము రంగంలోనికి ఎలా ప్రవేశిస్తాయి?

జాన్ స్టాట్ ఈ అంశమును గూర్చి ఆసక్తికరమైన చర్చను జరిపించుచుండెను.[12] క్రైస్తవ విశ్వాసమునకు సంబంధించిన గొప్ప ధృవీకరణములలో ఏ ఒక్కటైనను కష్టతరము కానివి కావని ఆయన సూచించాడు. సంఘమునకు సంబంధించిన సిద్ధాంతమంతటిని మర్మము అలుముకొని యున్నది. దేవుడు ఈ విశాల విశ్వమంతటిలో సార్వభౌముడై యున్నాడు, సృష్టికర్తయై యున్నాడు, లేదా రక్షకుడై యున్నాడని చెప్పడం అంత చులకనైన విషయం కాదు. ఆయన యొక్క సర్వజ్ఞానమును అర్థం చేసుకొనుట మనకు సుభతరం కాదు. దేవుడు తన సృష్టి యెడల ప్రేమగల తండ్రియై, అదే సమయంలో మానవాళికి న్యాయాధిపతియై ఎలా ఉండగలడో గ్రహించుట సులభం కాదు. దేవుని మార్గములన్నిటిని గ్రహించకుండానే క్రైస్తవులు తమ విశ్వాసమును ఒప్పుకొనుచున్నారు. ఈ లెక్క చొప్పున వారు అడిగిన ప్రతి ప్రశ్నకు సంతృప్తినిచ్చు సందేహమేమియులేని సమాధానం లభించునంత వరకు వారు వేచియుండవలసి యున్నట్లయితే, ఎవరైనను ఎప్పుడైనను ఏ విషయమునైనను నమ్మరు. వారు తమ్మునుతాము నజరేతువాడైన యేసునకు అంకితం చేసికొనక మునుపు ప్రశ్నలేమియు లేనంత వరకు క్రైస్తవులు వేచియుండరు.

క్రైస్తవుడై యుండుట అనగా యేసు యొక్క మూర్తిమంతము గూర్చి సార్వత్రిక నిర్ణయము తీర్మానించుకొనుటయై యున్నది. ఆయనను ప్రభువుగా ఎరిగి, మనము మన

నమ్మకమును ఆయన యందు ఉంచుదుము. ఆయన మనకు దేవుని గూర్చి బయలుపరచిన విషయాలను మనము నమ్ముదుము. ప్రాముఖ్యమైన ప్రతి విషయంలోను, సమస్త సమాధానములను తెలిసికొనకుండానే మనము విశ్వసిస్తాము. ఆ మాటకొస్తే, లేఖనములో గల మన విశ్వాసము, ఇతర విషయాల్లో మనకుగల విశ్వాసము వంటిదే అయియున్నది. లేఖనములు ప్రేరేపింపబడినవని మనము ధృవీకరిస్తూన్నాము. ప్రేరేపణ అనగా అర్థమేమిటో అనే విషయం గ్రహించడానికి కష్టతరముకానిది కాదు. అట్లయినను, బైబిలు నిరపేక్షముగా నిజమైనదని మనము రూఢిపర్చుచున్నాము. అది విశ్వసనీయమైనది. అది మనుష్యుల చేత రచింపబడింది, అయితే అది దేవుడు తనను గూర్చి తానే బయలుపరచిన ప్రత్యక్షతయై యున్నది. అది ఆయన కుమారుడై యేసు క్రీస్తు గూర్చి సాక్ష్యమిచ్చుచున్నది. ప్రత్యక్షతకు సంబంధించిన మర్మములన్నియు తెలియకుండానే, ఎటువంటి జంకుకొంకు లేకుండానే, బైబిలు దేవుని చేత ప్రేరేపింపబడిందని మనము ధృవీకరిస్తున్నాము.

---

సూచనలు

[1]Richard J. Bauckham పేతురు రెండవ పత్రికకు పేతురే గ్రంథకర్తయై యున్నాడనుటకు నిరాకరించాడు, కాని గ్రంథకర్త "బహుశా హెల్లేనీయులైన యూదామతస్థులకు సంబంధించిన సాహిత్యముపై, గ్రీకు మతము మరియు తత్వశాస్త్రమునకు సంబంధించిన పదజాలమును అదివరకే అనుకూలించుకొనిన సాహిత్యముపై ఎక్కువ ఆవశ్యకముగా అధారపడియుండుననే" విషయానికి సమ్మతించాడు. (Richard J. Bauckham, *Jude, 2 Peter,* Word Biblical Commentary, vol. 50 [Waco, Tex.: Word Books, 1983], 180. హెల్లేనీయులకు సంబంధిచిన యూదామత మరియు అన్యమతారాధికుల వనరులను ఉపయోగించుకున్నాడను పేతురు భాషకు సంబంధించిన ఉదాహరణముల కొరకు Bauckham చూడుము.) [2]F. W. Mattox and John McRay వారి పుస్తకమునకు అవసరమై యుండిన శీర్షికను ఈ వచములో కనుగొన్నారు. (F. W. Mattox and John McRay, *The Eternal Kingdom: A History of the Church of Christ* [Delight, Ark.: Gospel Light Publishing Co., 1961].) [3]Fred B. Craddock, *Preaching* (Nashville: Abingdon Press, 1985), 159–63. "సుపరిచితమైనది ఆసక్తి, అధికారము, మరియు ప్రవచనాత్మక స్థితి లేకుండా ఉన్నదని ప్రబోధకులందరిలో ప్రబలియున్న కాల్పనిక కావ్యము కలదు" అని కూడ Craddock రచించాడు (పుట 45). [4]అర్థం చేసికొనడానికి అది సులభంగానే ఉన్నప్పటికిని, KJV అనువాదము ఈ వచనములో మూలగ్రంథ పాఠము యొక్క తక్కువ మద్దత్తుగల ఒక పఠనమును అనుసరిస్తుంది. అది "మిమ్మును ఎల్లప్పుడు నా జ్ఞాపకములో ఉంచుకొనుటకు నేను అలక్ష్యము చేయను" అనే అర్థమిస్తుంది. [5]Michael Green, *The Second Epistle General of Peter and the General Epistle of Jude,* rev. ed., Tyndale New Testament Commentaries, vol. 18 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 89. చూడుము. [6]*ఎక్సోడస్* అనేది దీనికి సంబంధించిన గ్రీకు పదమై యున్నది, "బయటికి వెళ్లుట" అనేది దీని అక్షరార్థమై యున్నది. [7]Eusebius *Ecclesiastical History* 3.39.15. [8]Ibid., 2.15.2. [9]మత్తయి వ్రాసిన సువార్తలోని పదము వరుస క్రమము పేతురు రెండవ పత్రికలో ఉన్నటువంటిదే కాదు. గ్రీకు పదముల వరుస క్రమములో గల భేదమునకు ఆంగ్ల వ్యాకరణము సదుపాయము కల్పించదు. గనుక "ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేను ఆనందిస్తున్నాడు" అనేది దీని అదే ఆంగ్ల అనువాదమవుతుంది. [10]NEB అనువాదములోని మార్జిన్‌లోగల పఠనము ఈ విధంగా ఉన్నది: "మరియు ప్రవక్తల సందేశములో మరి ఎక్కువ నిశ్చయమైన విషయము మనకున్నది."

[11]అన్నట్టు, ఒకడు లేఖనముల అర్థవివరణము ఏమాత్రమును చెప్పకూడదని తర్కించడానికి ఈ వచనమును ఉదహరించి పేర్కొనువారున్నారనే విషయాన్ని మనము గమనించగలము. లేఖనమును అది ఉన్నది ఉన్నట్టుగానే పరిగణింపబడవలెను, అంతే కాని దాని అర్థవివరణ చెప్పకూడదని చెప్పబడుతుంది. ఇటువంటి వాదము పేతురు తెలియజెప్పుచున్న విషయమును బొత్తిగా కోల్పోతున్నది. మాటలు మాధ్యమములైనపుడెల్లా, అది లేఖనములైనా లేదా ఆషామాషీయైన సంభాషణయైనా, ఆవస్యకమైయున్న మాటలు పొందువాడు వాటి అర్థవివరణ చెప్పవలెను ఒకడు బైబిలులోని మాటల అర్థవివరణ చెప్పకుండా వాటిని అబ్బుజేసుకొనజాలడు. [12]John Stott, *The Contemporary Christian* (Leicester, U.K.: Inter-Varsity Press, 1992), 178–79.